SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd: No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 287

విజయవాడ, శుక్రవారం 21-1-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

శ్రీమతి ఇందిరాగాంధీకి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఆహ్వానం

సాధ్యమైతే ఫిబ్రవరి 1కి, లేదా త్వరలో రావచ్చునని సూచన

ఉభయదేశాలు ఎదుర్కొంటున్న గురుతర సమస్యలపై చర్చించాలని ఆకాంక్ష

న్యూఢిల్లీ, జనవరి 20 :

అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ బి జాన్సన్ భారత కొత్త ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక శుభాకాంక్ష సందేశాన్ని పంపుతూ వీలయితే ఫిబ్రవరి ఒకటవ తేదీన వాషింగ్టన్‌ను సందర్శించవలసిందిగా సూచించారు.

అలా వీలుకాని పక్షంలో త్వరలో ఈ పర్యటన జరిగేట్టు చూడవలసివుందని కూడా ఆయన పేర్కొన్నారు. "ఉభయులం" ఎదుర్కొంటున్న పెక్కు ముఖ్య సమస్యలను గురించి చర్చించుకోడానికి దీనివలన (పర్యటనవలన) వీలుపడగలదని ఆయన అన్నారు.

శ్రీ జాన్సన్ సందేశాన్ని ఇక్కడి అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బవుల్స్ నేటి ఉదయం శ్రీమతి ఇందిరాగాంధికి అందజేశారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ డీన్ రస్క్ పంపిన సందేశాన్ని కూడా శ్రీ బవుల్స్ శ్రీమతిగాంధికి అందించారు.

ఈ రెండు సందేశాలను నేటి మధ్యాహ్నం శ్రీమతి ఇందిరా చదివారు.

అధ్యక్షుడు జాన్సన్ సందేశంలో యిలా వున్నది :— "ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యదేశపు నాయకత్వాన్ని స్వీకరించిన సందర్భంలో, మీకు నా హృదయపూర్వక అభినందనలు అందజేస్తున్నాను. మానవుని ప్రతిష్ఠ, మానవాళి సంక్షేమం, ప్రజాస్వామ్యబద్ధమైన సంస్థలు, శాంతిసాధన అనే సిద్ధాంతాలకు మన రెండు దేశాలు కట్టుబడి వున్నాయి. మన సంబంధాలకు ఇవి పునాదిగా వున్నాయి. మీ నాయకత్వంక్రింద మనమిద్దరు శ్రేయస్సుకు విస్తృతంగా కృషి జరుగగలదని ఆశిస్తున్నాను. ఈమేరకు మా సహకారం, మైత్రి అభిచగలదని వాగ్దానం చేస్తున్నాను.

"లక్షలాది భారతీయులకు మంచి జీవితాన్ని ప్రసాదించడానికి ప్రధానిశాస్త్రి నాయకత్వంక్రింద మీ ప్రభుత్వం తీవ్రమైన కృషి చేసింది. శ్రీ శాస్త్రి రాకకోసం నేను ఎంతగా ఎదురుచూసానో మీకు తెలుసు...

"ఫిబ్రవరి ఒకటవ తేదీనాటికి మీరు వచ్చినట్లయితే నా కెంతో సంతోషం కాగలదు. కొత్తపదవిని స్వీకరించిన తరుణంలో మీకున్న బరువు బాధ్యతలవల్ల ఈ పర్యటన వీలుపడకపోవచ్చును. ఫిబ్రవరి ఒకటవతేదీనాటికి రావడానికి మీకు వీలులుగకపోయినట్లయితే, త్వరలో యాత్ర జరగడానికి ఏర్పాటు చేసుకోవచ్చును నేను. భావిస్తున్నాను. ఈ యాత్రవల్ల మనం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను గురించి చర్చించడానికి వీలవుతుంది. ఇదివరలో మీతో మా సమావేశాలను తలచుకొని నేను, నా శ్రీమతి సంతోషిస్తుంటాము. తిరిగి మీమ్ము కలుసుకోనడానికి ఎదురుచూస్తున్నాము."

ఉపాధ్యక్షుడు శ్రీ హ్యూబర్ట్ హంఫ్రీ సందేశంలో యిలా వున్నది :— "కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకత్వానికి మీరు ఎన్నికైన సందర్భంలో మా హృదయపూర్వకమైన అభినందనలను అందజేస్తున్నాము. భారత కొత్త ప్రధాని ఎన్నికవట్ల అమెరికన్ ప్రజలు హర్షిస్తున్నారు.

"గాంధి, నెహ్రూ, శాస్త్రి సంప్రదాయాలను అనుసరించే వ్యక్తిగా, భారత రాజకీయ సామాజిక జీవనానికి విశేషంగా కృషిచేసినవ్యక్తిగా మీరు మీ దేశానికి ధైర్యంతోకూడిన నాయకత్వాన్ని ప్రసాదించడానికి తగినశక్తిని కలిగివున్నారు.

"రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యం, ప్రజలకు స్వాతంత్ర్యాన్ని, సామాజిక న్యాయాన్ని సమకూర్చగలదని మీ భారతదేశం ఋజువు చేసింది. మీ నాయకత్వంక్రింద భారతప్రజాస్వామ్యం మూడువువ్వులు అరుకాయలు కాగలదని మేము ఆశిస్తున్నాము.

"ఢిల్లీలో ఈవధ్యనే మిమ్ము కలుసుకొన్నందుకు ఎంతో సంతోషంగా వుంది. త్వరలో తిరిగి వాషింగ్టన్‌తో కలుసుకోనడానికి ఎదురుచూస్తున్నాము."

వైట్‌హౌస్ ప్రతినిధి వివరణ

వాషింగ్టన్, జనవరి 19 : "సాధ్యమైనంత తొందరలోనే, శ్రీమతి ఇందిరాగాంధి వీలు చూసుకొని అమెరికా సందర్శనకు రావాలి కోరుతూ, అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ఆమెకు ఆహ్వానం పంపినట్లు వాషింగ్టన్‌లో కూడా వెల్లడైనది.

భారత నూతన ప్రధానియైన శ్రీమతి ఇందిరాగాంధికి శుభాకాంక్షలు పంపిన తంతిలోనే అమెరికా అధ్యక్షులు యీ ఆహ్వానాన్ని కూడా ఉల్లేఖించారని తెలుస్తోంది.

వైట్‌హౌస్ ప్రతినిధి యీ విషయంపై యిక్కడి విలేఖర్లతో మాట్లాడుతూ, భారత ప్రభుత్వం కావాలనుకుంటే యీ సందేశం పూర్తిపాఠాన్ని విడుదల చేస్తారు అన్నారు.

నిజానికి శ్రీ శాస్త్రి కనుక వుంటే, ఫిబ్రవరి ఒకటో తాఁకు నాడు వాషింగ్టన్‌కు శ్రీజాన్సన్‌తో చర్చలనిమిత్తం వచ్చివుండేవారు. కనుక శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా యాత్ర గురించి యిప్పుడు ప్రస్తావించడం సబబేనని ఆయన అన్నారు.

ఆహ్వానానికి ఇందిరా గాంధి అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 20 : అమెరికాను సందర్శించవలసిందని అధ్యక్షుడు జాన్సన్ పంపిన ఆహ్వానాన్ని అంగీకరించినట్లు శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

బౌల్స్‌తో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 20 : అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బవుల్స్ నేటి ఉదయం భారత కొత్త ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని, అధ్యక్షుడు జాన్సన్ సందేశాన్ని అందజేశారు. శ్రీమతి ఇందిరా శ్రీ బవుల్స్‌తో 30 నిముషాలసేపు సంభాషణలు జరిపారు.

ఆ తర్వాత విలేఖరులు ఆమెను కలుసుకుని శ్రీ జాన్సన్ ఆహ్వానాన్ని ఆమోదించారా? అమెరికా యాత్రకు వెళ్లగలరా? అని అడుగగా "నేను సమాధానం పంపించేప్పుడు ఆ విషయం మీకే తెలియగలదు"ని ఆమె అన్నారు.

శ్రీమతి ఇందిర త్వరలోనే శ్రీ జాన్సన్‌కు ప్రత్యుత్తర మిస్తారు.

పత్రికా విలేఖరులు శ్రీ చెస్టర్ బవుల్స్‌ను కలుసుకొనగా, శ్రీమతి గాంధియే ఒక ప్రకటన చేయవలసివున్నదన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 20 : 1966 జనవరి ఏప్రిల్‌మధ్య మాసాలకు ఇరుముకాని లోపలను 3,812 టన్నుల మేరకు చిన్నలలపాలు పరిశ్రమ యూనిట్లకు కేంద్రప్రభుత్వం విడుదల చేసినట్లు తెలుస్తోంది.



విమానదళాధిపతుల హోదాల పెంపు

న్యూఢిల్లీ, జనవరి 20 : విమానదళాధిపతిహోదాను "మార్షల్" నుంచి "ఎయిర్ చీఫ్ మార్షల్"కు పెంచారు. ఈ కొత్త హోదా పదాతిదళాధిపతిహోదా (జనరల్)కు సమానమవుతుంది.

విమానదళాధిపతి శ్రీ అర్జున్‌సింగ్‌కు ఈ కొత్తహోదా ఈనెల 15 వ తేదీనుంచి సంక్రమిస్తుందని నేడిక్కడ విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనవల్ల వెల్లడయింది.

విమానదళంలోని "వైస్ చీఫ్" హోదాను "ఎయిర్ వైస్‌మార్షల్" నుంచి "ఎయిర్ మార్షల్"కు పెంచారు. ఈనెల 15 వ తేదీ నుంచే ఎయిర్ వైస్‌చీఫ్‌గావున్న శ్రీ పి. సి. లాల్‌కు ఈ నూతన హోదా లభిస్తుంది.

—:o:—

భారత్‌కు గోధుమల రవాణా

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఆమోదం

వాషింగ్టన్, జనవరి 20 : భారత్‌లో వర్షాభావంవల్ల బాధపడుతున్నవారికి 54 వేల టన్నుల గోధుమలను ఉచితంగా పంపుతామని అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి ఏజెన్సీ నిన్న ప్రకటించింది.

37 లక్షల డాలర్ల విలువైన ఆహార ధాన్యాలు అమెరికా పథకానికలో తీసుకువెళ్లినట్లయితే, ఆ డబ్బును రవాణా ఖర్చును అమెరికా ప్రభుత్వం భరిస్తుంది.

ఈ ఆహారం 4 లక్షలమందికి 270 రోజులపాటు దినరేషన్ యివ్వటానికి సరిపోతుంది.

నెహ్రూ అడుగుజాడల్లో నీ విజయం: ఇందిరాగాంధీకి కోసిగిన్ సందేశం

మాస్కో, జనవరి 19 : సోవియట్ ప్రజానీకం ఇందిరాగాంధి విజయాన్ని పని చాలా హర్షిస్తున్నారని, రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్ భారత ప్రధానమంత్రి పదవికి ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధిని అభినందిస్తూ పంపిన సందేశంలో పేర్కొన్నారు.

దేశ ఆర్థిక విధానాలను సమర్థవంతంగా, దేశంలో శాంతియుత అభివృద్ధిని సాధించేటందుకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విధానాలతో ఆయన అడుగుజాడలలో ఆమె కృషి చేయగలదని తాము ఆశిస్తున్నామని శ్రీ కోసిగిన్ తమ సందేశంలో పేర్కొన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధికి సోవియట్‌యూనియన్ ప్రధాని శ్రీ కోసిగిన్ పంపిన సందేశంలో ఆయన ఇంకా ఇలా అన్నారు :

"శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిలిరువురూ లోగడ మన రెండు దేశాలమధ్య స్నేహ సత్సంబంధాలకు ఎంతో కృషిచేసి ఉన్నారు. అటువంటి విధానాలను అనుసరించి మీ విజయం మా దేశపు ప్రజలకు ఎంతో సంతోషకరమైనదిగా వుంటుంది. మీ ఆధ్వర్యంలో మా సహకారం మరింత పెరుగుతుందని విశ్వసిస్తున్నాము".

"భారత నూతన ప్రధానమంత్రి! మేము మీకు సర్వవిధాల సాధ్యమైన సహకారాన్ని అందిస్తున్నాము"

వాషింగ్టన్ పోస్ట్ పత్రిక సూచన

వాషింగ్టన్, జనవరి 20 : భారతదేశ అభివృద్ధి కార్యక్రమాలలో అమెరికా సూచనలు వెంటనే అమలుకు చేయాలని, త్వరలోనే కొత్తప్రధాని శ్రీమతి గాంధి వాషింగ్టన్‌కు రావలసిందని, నేడు "వాషింగ్టన్‌పోస్ట్" సంపాదకీయంలో వ్రాసింది.

26 లోగా నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం: ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 20 :

నూతన మంత్రివర్గ ప్రమాణస్వీకారం రిపబ్లిక్ దినోత్సవం నాటికి ముందే జరుగుతుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగా ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జనవరి 24వ తేదీ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం జరగాలని తొలుత అనుకొన్నామనీ, ఆరోజు "ఈద్" కావటంతో కేంద్ర మంత్రివర్గంలోని ముస్లిం మంత్రుల సౌకర్యార్థం వాయిదా వేయటం జరిగిందని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

మంత్రివర్గ నిర్మాణం పురోగతిని గురించి, మంత్రుల పేర్లను ఎప్పుడు ప్రకటిస్తారని విలేఖరులు ప్రశ్నించారు.

ఈ అంశాలపై వివరించటానికి ఆమె నిరాకరించారు.

అట్లీ అభినందనలు

"భారతదేశ ప్రధానిగా శ్రీ ఎన్నికకావటం చాలా ప్రశంసనీయం. ఆమె చాలా ఉత్తమురాలు" అని లార్డ్ అట్లీ పార్టీ ప్రకటించారు.

ఇందిర ఎన్నిక పట్ల అమెరికన్ మహిళల హర్షం

న్యూయార్క్, జనవరి 20 : శ్రీమతి ఇందిరాగాంధి ప్రపంచంలోని ఒక పెద్దదేశపు తొలి మహిళాప్రధాని అని అమెరికా వార్తా పత్రికలు పేర్కొన్నాయి. శ్రీమతి సిరిమావో బండారనాయకె సింహళ ప్రభుత్వాధినేత్రిగా వెలువడుటకి, పై విషయాన్ని పత్రికలు వొక్కొక్కటి తెలుపుతున్నాయి.

శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికపట్ల అమెరికన్ మహిళలు ఎంతగానో హర్షిస్తున్నారు. వివిధ మహిళాసంస్థలు లెక్కలేనన్ని అభినందన సందేశాలు పంపిస్తున్నాయి. భారతదేశంలో స్త్రీలకు సమానహక్కులు ఇస్తున్నందుకుగాను అమెరికన్ పత్రికలు (మహిళలు సంబంధించిన) పెద్ద పెద్ద కథనాలు ప్రచురిస్తున్నాయి.

శ్రీమతి ఇందిరతో మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 20— ప్రధానమంత్రి పదవికి ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధి నేడు మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ధర్మవీర్‌తో సమావేశాలు జరిపారు.

మంత్రిమండలి ఏర్పాటుకు సంబంధించిన అంశాలను గురించి ఆమె మంత్రితోనట్లు తెలుస్తున్నది.

శ్రీమతి ఇందిరాగాంధి నేడు శ్రీ వై. బి. చవాన్, శ్రీ నందిని సాహుతోనూ వేరు వేరు మంత్రులతో చర్చలు జరిపారు.

శ్రీ లయ్యాహెచ్ నేడు శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు. శ్రీ జగజీవన్‌రామ్ కూడా నేడు శ్రీమతి ఇందిరను కలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా కూడా శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్న వారిలో కలరు.

శ్రీమతి ఇందిరాగాంధి నేడు తన ప్రముఖ మంత్రిత్వ కార్యాలయమైన రేడియో, సమాచార విభాగానికి వచ్చినప్పుడు ప్రభుత్వాధికారులు అమెకు ఆదరాభిమానాలతో స్వాగతం చెప్పారు. కొందరుంది ఆమెకు పుష్పాలు, పుష్పహారాలు సమర్పించారు.

—:o:—

కేరళలో రేషన్‌లో తగ్గింపు

త్రివేంద్రంలో ప్రదర్శనలు

త్రివేంద్రం, జనవరి 20 : రోజువారీ ఇచ్చే రేషన్‌లో ఈ నెల 9వ తేదీనుండి 40 గ్రాములు తగ్గించడమైనది (160 గ్రాములకుండి 120 గ్రాములకు తగ్గించడం జరిగింది.) నిరసనగా రెండు జిల్లాలకు చెందిన అయిదువందలమంది విద్యార్థులు, కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు)కు చెందిన 100 మంది పాలకులు నేడు ప్రభుత్వ సచివాలయానికి వెళ్లి ప్రదర్శనలు జరిపారు. రేషన్ కోటాను పునరుద్ధరించాలని వీరు నినాదాలు చేశారు.

పశ్చిమ బెంగాల్ పి. సి. సి. అధ్యక్షునిపై అవిశ్వాస ప్రకటన

తీర్మానం 296-40 వోట్ల తేడాతో గెలుపు

కలకత్తా, జనవరి 20 : పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేడిక్కడి సమావేశమైన సభ్యుల అధ్యక్షుడు శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీపై అవిశ్వాసాన్ని ప్రకటించింది.

అవిశ్వాస తీర్మానం 296—40 వోట్ల తేడాతో ఆమోదించబడింది. ఈ పథకు కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ ప్రతినిధిగా డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ తనసమావేశానికి అధ్యక్షత వహించారు.

—:o:—

కామరాజ్ సమాధానం

న్యూఢిల్లీ, జనవరి 20— అధ్యక్షులు సంస్థాగత సంస్థలు శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానమంత్రి పదవికి ఎంతో సంతోషకరమైన విషయమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ నేడు పత్రికా విలేఖరులతో ప్రకటించారు అన్నారు.

"మూడింట రెండోవంతు మెజారిటీ రావటం సామాన్య విజయం కాదు" అని ఆయన అన్నారు.

"శ్రీ మొరార్జీకి 169 వోట్లు వచ్చాయి కాదా, దీని అర్థం ఏమిటి ?" అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

"దీనివలన శ్రీమతి ఇందిరాగాంధి మూడింట రెండోవంతు మెజారిటీతో గెలిచి

(మిగతా 4 వ పేజీలో)

కెనడా ప్రధాని శుభాభినందనలు

ఒట్టావా, జనవరి 19 : కెనడా ప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్ శ్రీమతి ఇందిరాగాంధిని అభినందిస్తూ, ఇరువురి మధ్యలో మేము ఇరువురూ కలుసుకోవడానికి ఆవేశపడుతున్నామని పేర్కొన్నారు. ఇరువురి మధ్య శాంతియుత సహజీవనం ప్రపంచానికి మైత్రి అభివృద్ధికి ఎంతో ఉపకరిస్తుందని ఆమె అన్నారు. కెనడా ప్రధాని తమ సందేశంలో పేర్కొన్నారు.

భారత్ విదేశాలు: అమెరికా అనుమానాలు

వాషింగ్టన్, జనవరి 20 : శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంక్రింద, పక్షిస్వాతంత్ర్యకలంగం వైపు మొగ్గుచూపేట్లుగా భారతదేశం అంతరంగిక, ఆర్థిక విధానంపై ప్రభావం చూపే అవకాశం ఉండకపోవచ్చునన్నభావం ఇక్కడ వ్యక్తమవుతోందనీ, అంటే జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి గారల హయాంలో మాదిరే శ్రీమతి గాంధి హయాంలో కూడా తాము భారతదేశంతో సదిజరుపుకోగలుగుటేకాక, భారత—అమెరికా మైత్రిని, ఇతర సంబంధాలను నిలుపుకోగలమన్న నమ్మకం కూడా అమెరికా ప్రభుత్వానికి నాయకత్వానికి ఉన్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాశారు.

భారతదేశం ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిర ఎన్నికకావటం, భారత్ సుస్థిరతకు, దాని ప్రజాస్వామిక సంప్రదాయానికి చిహ్నంగా భావిస్తూ, వాషింగ్టన్‌వర్గాలు హర్షిస్తున్నాయని కూడా ఆయన తెలియజేశారు.

శ్రీ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే 1964 లో శ్రీమతి గాంధి వైట్‌హౌస్‌కు వెళ్లి, అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌తో సమావేశాలు జరిపారు.

వ్యక్తిగత ఉపన్యసితే" అన్నా, ఇతర దేశాల నాయకులతో వ్యక్తిగత పరిచయాలు ఏర్పాటు చేసుకొనటమన్నా శ్రీ జాన్సన్‌కు మంచి సమ్మకం ఉన్నది. సిద్ధమైనంతవరకూ శ్రీమతి ఇందిరాగాంధితో సమావేశాలు జరపాలని శ్రీ జాన్సన్ ఆదుర్దా పడుతున్నట్లు తెలియవచ్చింది.



"నెహ్రూ ప్రదర్శనం"లో తండ్రి చిత్రపటాన్ని తిలకిస్తున్న శ్రీమతి ఇందిరాగాంధి.

ఆస్ట్రేలియా ప్రధాని పదవీ విరమణ

హెరాల్‌హోల్ట్ నియామకం

కాన్‌బెర్రా, జనవరి 20 : ఆస్ట్రేలియా ప్రధానమంత్రి సర్ రాబర్ట్ మెంజిస్ తాము పదవీవిరమణ చేస్తున్నట్లు నేడు ప్రకటించారు.

పదహారు సంవత్సరాలపాటు ప్రధానిపదవి నిర్వహించిన శ్రీ మెంజిస్ పార్టీసమావేశంలో అశ్రుసిక్త నయనాలతో తమ నిర్ణయం ప్రకటించారు. ఆయన 37 సంవత్సరాలపాటు రాజకీయజీవితం గడిపారు.

పార్టీ పదవీవిరమణానంతరం పత్రికా ప్రకటన చేస్తూ, "నేను అలసిపోయాను. అధికారాన్ని ఎంతోకాలం పరిగా నిర్వహించలేని, పెరుగుతూన్న దేశసమస్యలకు న్యాయం చేయలేనని భావిస్తున్నాను" అన్నారాయన.

ప్రభుత్వంలోని సీనియర్‌మన్నైన లిబరల్‌పార్టీ శ్రీ మెంజీస్ వారసుడుగా శ్రీ హెరాల్డ్ హోల్ట్‌ను నియమించింది. ఆయన ఏప్రిల్ మంగళవారంనాడు పదవీస్వీకారం చేస్తారు. అంతవరకు మెంజీస్ అధికారంలో వుంటారు.

శ్రీ మెంజీస్ వయస్సు 71 సంవత్సరాలు.

—:o:—

ఇందిర విజయం: ఉథాంట్ హర్షం

సమితి (న్యూయార్క్), జనవరి 20 : సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్, ఇందిర విజయం తథ్యమనే ఆశాభావంతో సోమవారం నాడే యిక్కడనుంచి బయలుదేరిన భారత రాయబారి శ్రీ జి. పార్థసారథిద్వారానే తమ ప్రత్యేక వ్యక్తిగత శుభాభినందన సందేశాన్ని పంపినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

ఉథాంట్ శ్రీమతి గాంధిని తమ వ్యక్తిగత స్నేహితులలో ఒకరిగా ప్రత్యేకంగా గౌరవిస్తున్నారని ఆమె విజయానికి ఆయన మహదానందం పొందారని యిక్కడి తెలియవచ్చింది.

—:o:—

టోక్యో, జనవరి 20 : శ్రీమతి ఇందిరాగాంధి భారతదేశం ప్రధానమంత్రిగా ఎన్నికకావడాన్ని వార్తలను ఇక్కడి అధికారుల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

భారత్-పాక్ సరకుల మార్పిడి

యంత్రాంగం ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, జనవరి 20 : భారత్—పాకిస్థాన్ సంక్షుణ్ణ సందర్భంలో రెండు దేశాలు తాము పరస్పరమార్పుకున్న సరకుల మార్పిడికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం తలపెట్టింది.

సంక్షుణ్ణ సందర్భంలో ఉభయ దేశాలు పరస్పరమార్పుకు అనుగుణంగా వాణిజ్య ఇచ్చే సదుపాయాలు ప్రకటన మారింది.

మా చందాదార్లకు ముఖ్య గమనిక

ఆంధ్రపత్రికకు 1—1—1966 నుండియు, ఆంధ్ర సచిత్ర వారపత్రికకు 14—1—1966 నుండియు కొత్తరేట్లు అమలుజరుగుచున్నవి. చందా మొత్తాలు సవరించబడినవి కనుక వారికి పంపెడి పత్రికా దినపత్రికా-వచ్చి తివారపత్రికా రేటులు పెంచబడినవి కనుక మా చందాదారులు ప్రాయుగా పుచ్చుకొనుచున్నభావం ఇక్కడ వ్యక్తమవుతోందనీ, అంటే జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి గారల హయాంలో మాదిరే శ్రీమతి గాంధి హయాంలో కూడా తాము భారతదేశంతో సదిజరుపుకోగలుగుటేకాక, భారత—అమెరికా మైత్రిని, ఇతర సంబంధాలను నిలుపుకోగలమన్న నమ్మకం కూడా అమెరికా ప్రభుత్వానికి నాయకత్వానికి ఉన్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాశారు.

భారతదేశం ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిర ఎన్నికకావటం, భారత్ సుస్థిరతకు, దాని ప్రజాస్వామిక సంప్రదాయానికి చిహ్నంగా భావిస్తూ, వాషింగ్టన్‌వర్గాలు హర్షిస్తున్నాయని కూడా ఆయన తెలియజేశారు.

శ్రీ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే 1964 లో శ్రీమతి గాంధి వైట్‌హౌస్‌కు వెళ్లి, అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌తో సమావేశాలు జరిపారు.

వ్యక్తిగత ఉపన్యసితే" అన్నా, ఇతర దేశాల నాయకులతో వ్యక్తిగత పరిచయాలు ఏర్పాటు చేసుకొనటమన్నా శ్రీ జాన్సన్‌కు మంచి సమ్మకం ఉన్నది. సిద్ధమైనంతవరకూ శ్రీమతి ఇందిరాగాంధితో సమావేశాలు జరపాలని శ్రీ జాన్సన్ ఆదుర్దా పడుతున్నట్లు తెలియవచ్చింది.

తేదీలు పొడిగింపు

తేదీలు పొడిగింపు

తేదీలు పొడిగింపు

చందా సంబరుసు తప్పక తెలుపగోరెదము.

మే నే జరు.

ఆంధ్ర పత్రిక

ప్రకటన

కాఫీ గింజల ధరలు దినదినప్రవర్ధమానమై పెరుగుతున్నందువలన, గుంటూరు పట్టణ కాఫీ మార్కెట్ అసోసియేషన్ వారు కాఫీపొడి ధరలను 22-1-66 నవారమునుండి (Minimum) కిలో 1రు 0-50పైసలు చొప్పున విధిలేక పెంచవలసివచ్చినందుకు విచారిస్తున్నారు.

1. ప్లాంటర్సు కాఫీ ప్రొడిగాండ (పి.సి.పి.)
2. ఆంధ్ర కాఫీ యిండస్ట్రీ
3. ప్లాంటేషన్ కాఫీ ప్రొడిగాండా
4. పద్మా కాఫీ యిండస్ట్రీ
5. మాడరన్ కాఫీ వర్క్సు
6. రాయల్ టేస్ట్ అండ్ కాఫీ వర్క్సు
7. విజయ కాఫీ యిండస్ట్రీ
8. శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ (శ్రీనివాస కాఫీ)
9. శ్రీ వెంకటేశ్వర కాఫీ వర్క్సు
10. ఆంధ్రాఫ్లేవర్సు కాఫీ హౌస్
11. టి. యస్. ఎల్. కాఫీ వర్క్సు
12. వేంకటాద్రి కాఫీ
13. నాగార్జున కాఫీ యిండస్ట్రీ
14. ఇండియా ప్లాంటర్సు కాఫీవర్క్సు
15. శివా ప్లాంటర్సు కాఫీ యిండస్ట్రీ

కావలయును

వివిధ ప్రాంతాలలో ప్రభాతిగాంచిన తేయాకు (టీ) విక్రయమును నిర్వహించుటకుగాను నెలకు. 450/- జీతముపై విరియా పేనేజరు కావలయును. రిటైరయిన వ్యక్తులు కూడ అర్హులు. ఇన్సురెన్సు, స్టాకు మరియు ఇతర అవసరములకుగాను రు. 5000/-లు డిపాజిట్ చేయగలిగినవారు మాత్రమే పేర్లు పంపుచేయవలెను. నెం 1311, బొంబాయి-1 కిచరభాష్యు చేయవలెను.

కావలెను

అనుభవముగల మానేజర్లైజర్లు, వోవర్ సీయర్లు, గ్రిల్లు పనివారలు, సెంటరింగ్ వడ్రంగులు, రాపుగుండం, కరీంనగర్, సిగ్నిషేటలలో పనిచేయుటకు, పూర్తి వివరములతో కాబలసిన జీతముతో బయోడాటాతో ఎంగా దిగువ అడ్రసుకు సంప్రదించగలరు.

దుర్గారాం ప్రసాద్,
బంజారా హిల్సు, హైదరాబాదు—34

పిల్లవాడు తప్పిపోయినాడు

పేరు ఎస్. తుకారాంరావు. 13 సం. - 3½ అ. యెత్తు. పలచగా ఉండును. గుండ్రటిముఖం. కొంచెం ఎర్రగా ఉండును. ఏవైన చిన్నెలెట్టి తగిలిన కనుమ ఉన్నది. ఆకుపచ్చరంగులో 7తెలుగే చదువుతూ 8—12—63నుండి కనుపడలేదు. జాడ తెలిసినవారికి తగిన బహుమతి ఇవ్వగలరు. తుకారాంనీవు ఇంటికిరావడానికి ఫలరాదువచ్చు. నిన్ను ఇక చదివించుదు. ఇంటికొచ్చివ్రాసినయెడల. భయపడకుండ తక్షణం ఇంటికిరా. నీవురావడానికి ఇబ్బందిఉన్న నీ అడ్రస్ తెలుపు. నీ తల్లి నిన్ను తలుచుకునిదుఃఖిస్తున్నది. ఎస్. టక్కలిరావు, పైలర్, మరుట్లగ్రామం, అనంతపురంజిల్లా.

కృష్ణా జిల్లా పరిషత్
కోటేషనులకొరకు నోటీసు

కృష్ణ జిల్లా పరిషత్ యాజమాన్యమున వున్న ఉన్నతపాఠశాలలో ఉపయోగార్థము (1) సైన్సు పరికరములు. (2) దేశపటములు మరియు చార్టులు (3) లెక్కల బోధన పరికరములు (4) పైలరింగు, క్రాఫ్టు పరికరములు సప్లయి చేయుటకు కృష్ణా జిల్లా ఉపకార్యదర్శి (విద్య) గారికి అడ్రసు చేయబడిన సీలువేయబడిన కొటేషన్లు అందుకు నిర్ణయించబడిన వేరు వేరు ఫారములలో ది. 5—2—66 వ తేది సాయంకాలము గం. 4—00ల వరకు కృష్ణాజిల్లా పరిషత్ ఆఫీసులో తీసికొనబడును.

పై సువహరించిన ఒక్కొక్క తరగతి పరికరముల కొటేషను ఇచ్చుటకు నిర్ణయించబడిన ఫారములోపాటు అందుకు నిర్ణయించబడిన షరతులు, కొటేషనులు పిలువబడిన పరికరముల వివరములు, పరికరములు సప్లయి చేయవలసిన పాఠశాలల వివరములు సప్లయి చేయబడును. పదరు కొటేషను ఇచ్చుటకు నిర్ణయించబడిన ఫారము ఒక్కొక్కటి రూ. 2—00 ఖరీదు. పదరు పొమ్ము ఒక్కొక్క రకమైన పరికరములకు రూ. 2—00 చొప్పున ప్రత్యేకముగ చెల్లించి అందుకు సంబంధించిన ఫారములను జిల్లాపరిషత్ ఆఫీసు పనిచేయు దినముల కాలమందు పొందవచ్చును.

(సం) ఆర్. కె ఆర్. గోనెల,
పరిషత్ ఆఫీసు వికలవుడు. } సెక్రెటరీ.

ఉంగుటూరు పంచాయతీ టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా ఉంగుటూరు పంచాయితీ యందు దిగువ జూపిన పనులు చేయుటకుగాను ఈ పంచాయితీ రిజిష్టర్డు కాంట్రాక్టర్లవద్దనుండి మాత్రమే సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. పదరు టెండర్లు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని వారి అనుమతి పొందిన మరియొకచేగాని ది 31—1—1966 సం.ము లేదీ మధ్యాహ్నం 2 గంటలవరకు తీసుకొనబడి 4½ గంటలకు చదువబడును. ఎస్టిమేటు విలువలో 1% ధరావత్తు చెల్లించవలయును. అన్ని పనులును ఆఫీసు పనిచేయువేళలందు చిలువకొనవచ్చును.

వ. నెం.	వార్డు నెం.	పని పేరు	ఎస్టిమేట్ల సంఖ్య	ఎస్టిమేటు మొత్తం
1.	i	రోడ్ల మరమ్మతు	1	రు. 3500
2.	ii	రోడ్ల మరమ్మతు	3	రు. 4070
3.	iii	రోడ్ల మరమ్మతు	2	రు. 4100
4.	iv	రోడ్ల మరమ్మతు	3	రు. 4285
5.	ఓటో	కేతాయి చెల్వరోడ్డు రిపేర్మెంటు	1	రు. 200

S.S.S.R.R.H.V. Seshavatarm
Executive Officer.

ఏజెంట్లు కావలెను

సర్టింగులకు, టు పీసులకు, ఏజెంట్లు కావలెను. పెట్టుబడి లక్షరూపాయలు. వ్రాసి వారికి సాంపిలు పంపుగా పంపెదము. Subhas Textile Mills, Shivalaya Road, Ludhiana

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రికకు, నవీన భారతదేశపు భారతులను వారి సంతతి బాధ్యతలపై నియమించుకొనుటకు మ్యూనిసిపాలిటీలకు కావలెను

జిల్లా:		జిల్లా:
నల్గొండ	—	నల్గొండ
కుంచేలు	—	గుంటూరు

కువిజయ, ఆంధ్రపత్రిక

మ్యూజికిస్టులకు-డీలర్లకు-హిప్నాటిస్టులకు

కామెడీరికార్డులు—టిప్సు, బాటిల్సు—పార్టీలు పేపర్లు, యుస్పెన్సులు—అలుబ్సు—మెడలకు సరుగ్గ పట్టునులు—పరలు—విపరీతముగా పెరిగినవి. మరియు పెరుగుచున్నవి—గాన భారీ బహుమతి 10% తేదీనుంచి—ధరలు 10% నుంచి 20% వరకు పెంచడమైనది.

విజయా కెమికల్సు—మద్రాసు—7.

వేలం అమ్మకం

9½' X 5½' యినుపగేటు, మోటారు సైకిళ్ళు, సైకిళ్ళు, పైపులు, రేడియోలు, గ్రామఫోనులు, పందిరి మంచాలు, సోఫాలు, డ్రెస్సింగ్ టేబుల్సు, మడతమంచాలు, పోకేసులు. ఇంకా ఎన్నోవస్తువులు ఈ ఆదివారం 23-1-66 ఉదయం 10 గంటలనుండి శ్రీ వెంకటేశ్వర బ్రెస్లెట్ కంపెనీ, తాలూకా ఆఫీసు ఎదుట, విజయవాడ—3లో వేలంజరుగును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

కరంటు వాడుకదార్లకు విధించిన ఆంక్షలు

ప్రస్తుతము హైదరాబాద్ రిజర్వాయరులో తక్కువనమన్న నీటిమట్టముల వలన అతి క్లిష్టమైన విద్యుచ్ఛక్తిస్థితిని అధిగమించుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము G.O.Ms. నెం. 3137 తేది 31—12—1965 గల ఉత్తర్వులో వ్యవసాయపు పంపు సెట్లకు మరియు కొన్ని కాలగరీం వినియోగములకు తప్ప ఇంటివాడుకలకు, వ్యాపార మరియు పారిశ్రామిక సంస్థలు వగైరాల కన్నింటికి వారి వాడుకలో 30% కోత విధించియున్నారు. 1—1—66 తేదీనుండి ఈ ఆంక్షలు అమలులోకి వచ్చియున్నవి. ఎంట్రిసిటీబోర్డువారు వ్యక్తిగతముగా కరెంటు వాడుకదారు అందరికి వారు వారు వాడవలసిన తగ్గింపు కోటాల వివరములు తెలియచేయుచున్నప్పటికిన్ని కరంటు వాడుకదారు అందరు పై జి. ఒ. ప్రకారము తమ కరంటు వాడకము తగ్గించుకొన వలసినదిగా కోరడమైనది. కరంటు వాడుకదారులు తమకు కావలసిన ఇతర వివరములకొరకు కరంటు డిస్ట్రిబ్యూషన్ ఇన్‌ఛార్జి ఆఫీసర్లను సంప్రదించ కోరడమైనది.

ఓ తిమ్మయ్య,
చీఫ్ ఇంజినీర్, ఎలక్ట్రిసిటీ (గ)

నూతన ప్రధానికి వివిధ పక్షాలనాయకుల అభినందనలు

న్యూఢిల్లీ, జనవరి 19: భారత మంత్రి ప్రధానిగా ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధికి అభినందిస్తూ దేశం నలు మూలలుండి సందేశాలు వస్తున్నవి.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ ఒక ప్రకటన చేస్తూ, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం ఒక మహిళను ప్రధానిగా నేడు ఎన్నుకొన్నదని, దేశ చరిత్ర, సంప్రదాయాలు, నెహ్రూ వంశీయుల త్యాగాలు, దేశభక్తి ఆమెలో ఉన్నవని అన్నారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించగల శక్తి, సామర్థ్యాలు ప్రముఖ నాయకులకు నున్నవి విశ్వాసాన్ని అయన వ్యక్తం చేశారు. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ ఆమె దూరదృష్టి, ఆమె జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రిలను పెద్ద వైపు వారసురాలు కాగలరని తాను అశిస్తున్నాను అన్నారు.

శ్రీ సాదిక్ అభినందనలు

కాశ్మీర్ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ ప్రధాన మంత్రిపదవికి పరిణతవ్యక్తిని ఎన్నుకొన్నందుకు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులను అభినందిస్తూ, శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక మొత్తం దేశ ప్రజల ఆకాంక్షకు ప్రతిబింబమన్నారు.

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. పర్మార్ ఒక ప్రకటన చేస్తూ దేశంలోని యువకులు, మహిళలకు ఇది వాస్తవమైన విజయమన్నారు.

మాజీమంత్రి శ్రీ మహావీర్‌త్యాగి ఒక ప్రకటన చేస్తూ పార్టీ నాయకత్వానికి బలిగిన పోటీని ప్రజలు తప్పుగా అర్థం చేసుకోరాదని, కాంగ్రెస్ పార్టీలో ఐదేండ్లు చేసని, అందరూ శ్రీమతి ఇందిరకు అండగా నిలవగలరని అన్నారు.

శ్రీ కపూర్‌సింగ్ (స్వతంత్ర) తమ ప్రకటనలో, దేశ సమస్యలను ఎదుర్కొనడంలో ఆమెకు దృఢనైజాలి, విజ్ఞత అవసరమని అన్నారు.

శ్రీ డి. పి. మిశ్రా ప్రకటన

పార్టీ నాయకత్వం పోటీ ఫలితంగా శ్రీమతి ఇందిరాగాంధి మంచి పలుకుబడిగల అభ్యర్థి అని ఋజువయినదని ముఖ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ఒక ప్రకటనలో అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి సమర్థమైన నాయకత్వం క్రింద మనం దేశ సమగ్రత పరిరక్షణలోను, దేశ ప్రజల అశలు, ఆకాంక్షలకు రూపం కల్పించడంలోను విజయం సాధించగలమని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

మహిళలకు గర్వకారణం:
శ్రీమతి కృపలానీ ప్రకటన

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ లక్నోలో ఒక ప్రకటనచేస్తూ శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక భారతీయ మహిళలకు గర్వకారణమన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి సారథ్యంక్రింద భారత్ పురోభివృద్ధి గావించగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

శ్రీ కందూభాయ్‌దేశాయ్ ఒక ప్రకటన చేస్తూ మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిల అడుగుజాడలలో శ్రీమతి ఇందిరాగాంధి విభిన్న సమస్యల పరిష్కారంలో విజయం సాధించగలదన్న ఆశ వ్యక్తం చేశారు.

శ్రీమతి అరుణ అసఫ్ అలీ హర్షం

ఢిల్లీ మాజీమేయరు శ్రీమతి అరుణ అసఫ్ అలీ శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికకు హర్షం తెలుపుతూ, ఆమె ప్రగతి శక్తులకు చిహ్నమని, ఈమె నూతన నాయకత్వం ఉన్నత ఆశయాలను నెరవేర్చేందుకు వీలుగా మనం శాయశక్తులా తోడ్పడాలని అన్నారు.

శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ అభినందనలు

అఖిలభారత జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ లక్నోలో ఒక ప్రకటన చేస్తూ శ్రీమతి ఇందిరాగాంధిని అభినందించారు. ఈ ఎన్నిక నూతన నాయకత్వంవల్ల విశ్వాస ప్రకటన అని ఆయన అన్నారు.

ఈ ఎన్నికలో ముఖ్యమంత్రులు నిర్వహించిన పాత్ర కేంద్రంలో పలుకుబడి కలశక్తుల ప్రాబల్యం ఉన్నదన్న భయాన్ని కలిగించిందని, ఈ వైఖరిని అరికట్టి, కేంద్రాన్ని పటిష్టం చేయడం శ్రీమతి ఇందిరాగాంధి బాధ్యత అని ఆయన అన్నారు.

లోకసభలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ఒక ప్రకటన చేస్తూ శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక కాంగ్రెస్ పార్టీలో ప్రగతిశక్తులు విజయమని అన్నారు. సుస్థిర ప్రభుత్వం నెలకొనేందుకు శ్రీమతి గాంధి సమర్థమైన ఉపప్రధానిని నేమకోవాలని ఆయన సూచించారు.

శ్రీ టి. టి. కె. హర్షం

"నేను చాలా సంతోషిస్తున్నాను. శ్రీమతి ఇందిరాగాంధికి నా శుభాకాంక్షలు" అని శ్రీ టి. టి. కృష్ణమాచారి పేర్కొన్నారు.

రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఒక ప్రకటన చేస్తూ నాయకత్వం యువతరం చేతులోకి వెళ్లడం సంతోషకరమన్నారు.

శ్రీ కరణ్‌సింగ్ అభినందనలు

ఎన్నిక అనంతరం కాశ్మీర్ గవర్నర్ శ్రీ కరణ్‌సింగ్, ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌లు శ్రీమతి ఇందిరాగాంధి గృహానికి వెళ్లి ఆమెను అభినందించారు. పార్టీపరియాలేని మంత్రి సయ్యద్‌మీర్‌ఖాసిం, ఆర్థికమంత్రి శ్రీ ఎల్. డోగ్రాలూడా శ్రీమతిఇందిరనుఅభినందించారు.

శ్రీనగర్‌లో సంతోషం

శ్రీనగర్ జనవరి 19—శ్రీమతి ఇందిర ఆధ్వర్యం దేశంలో ప్రజాస్వామ్య శక్తులకు విజయం చిహ్నం అని ఇక్కడ సర్వత్రా భావిస్తున్నారు.

ఇక్కడినుండి వేలాది టెలిగ్రాంలు ఆమెకు వెళ్ళాయి.

ఇందిరకు ల. శాస్త్రి ఆశీర్వాదం

శ్రీమతి ఇందిర నేడు జన. 10—10, భవనానికి వెళ్లి శ్రీమతి లలిత శాస్త్రి ఆశీర్వచనాలు పొందారు.

పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ నాయకురాలిగా ఎన్నిక కానే శ్రీమతి ఇందిర రాష్ట్రపతి భవనానికి వెళ్లి డాక్టర్ రాధాకృష్ణన్‌ను సందర్శించారు. అక్కడనుండి స్వర్గీయ శాస్త్రి గృహానికి వెళ్లారు.

సత్యనారాయణసిన్హా చే ద్విపద

పార్లమెంటులోని సభ్యులలో నేటి సంధ్యాసమయం లలితలో పార్లమెంటు సభ్యులు నాయకత్వపు ఎన్నిక ఫలితాలకై ఎదురు తెన్నులు చూస్తూ కూర్చున్నారు.

ఈ ఆతృతను తగ్గించటానికై ఒక పాట గాని, ఒక కథగాని చెప్పమని రక్షణ మంత్రి శ్రీ చవాన్ తమతోటి మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాను కోరారు.

శ్రీ చవాన్ కోరికను శ్రీ సిన్హా తిరస్కరించి తమ చుట్టూ వున్న కొద్దిమందికి ఒక ద్విపద పాడి వినిపించారు. కడుపులో చేగులు అరుస్తుంటే, నోటివెంట భజనలు ఎలా వస్తాయి?

'కష్టించి పని చేస్తాను'

ఇందిరాగాంధి హామీ

న్యూఢిల్లీ, జనవరి 19—ఆరోగ్యం లభించి కాపాడుకొనగా, కష్టపడి పనిచేసే సమర్థ ప్రధానంగా తమ బాధ్యతలను ప్రధానమంత్రిగా ఎన్నికయిన శ్రీమతి ఇందిరా నేడు అన్నారు.

"ఆమె ఆరోగ్యం అలాగుండడానికి" అని శ్రీమతి ఇందిర మీటింగానికి సన్నిహితులతో పాటులో చెప్పినట్లుగా ఒక విదేశీ ప్రస్తావించగా, చిన్నప్పటినుండి తమకు అలవాటైన పనిచేసే గుణం గురించి ఇప్పుడు తెలుసుకున్నది శ్రీమతి ఇందిర అన్నారు.

ఆనారోగ్యంవలన కాంగ్రెసు అధ్యక్షపదవికి తాను రాజీనామా యిచ్చుటమంటం సరికాదని శ్రీమతి ఇందిరచెబుతూ, తమ లక్ష్యం తిరిగి ఎన్నికకు నిలబడకోరని అన్నారు.

జాతికి సందేశం

జాతికి సందేశం ఇవ్వవలసిందనికోరగా తమ తండ్రి సందేశమైన," శాంతియుతసహనాపరణాన్నుకోరు!" అనేదానిని తమ పురస్కరించుకుంటారు.

"అమ్మెంట్ భావనా సరళిని మనం పోత్సహించాలి. స్వదేశంలోను, దేశాలలోను శాంతి స్థాపనకు మనం కృషి చేయాలి. హఠాత్తుగా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పటం సాధ్యపడదు. ఆ లక్ష్యాన్ని సాధించటానికి మనం రుత్నించాలి.

అనుసంధాన భాషగా హిందీ

అధికారభాషా సమస్యపై నేను మద్రాసులో ప్రకటించిన విధానానికే కట్టుబడి ఉంటాను.

కార్యవరః సాంఖ్యం రుష్ట్రీయ మనకు అనుసంధాన భాష అవసరం. భారత దేశంలోని పెక్కు కారణాలవల్ల హిందీ మాత్రమే అట్టిభాష కాగలదు. అయితే, హిందీని ప్రవేశపెట్టే విషయంలో ఒత్తిడి చేసారాదు. ఏ రాష్ట్రంలోని భాషకు బదులుగా హిందీని ప్రవేశపెట్టరాదు. ప్రతిఒక్కరు తన మాతృభాషను, హిందీని, ఏదో ఒక అంతర్జాతీయ భాషను (ఇంగ్లీషుఅయితేమంచిది) నేర్చుకోవాలి.

సమ్మెనిషేధం గురించి ప్రశ్నించగా ఆ సమస్యను కాంగ్రెస్ కార్యవర్గం ఇంకా పరిశీలిస్తూనే ఉన్నదని ఆమె అన్నారు.

పౌర హక్కులను గురించి, జైళ్లలోని వారి విడుదల గురించి ప్రశ్నించగా "ఆ సమస్యను తిరిగి పరిశీలించగలం" అని ఆమె అన్నారు.

వియత్నాంలో శాంతికి కృషి

వియత్నాం శాంతి ప్రయత్నాలను గురించి ప్రశ్నించగా "శాంతి సాధనకై జరిగే ఏ ప్రయత్నాన్ని అయినా హర్షిస్తాను. అయితే ఉభయ పక్షాలు దానిని అంగీకరించవలసి ఉన్నది. శాంతికై జరిగే ఏ ప్రయత్నమైనా, సరియైన మార్గంలో పురోగమిస్తే పరిగణించాలి.

వియత్నాంలో శాంతి సాధనకై జరుగుతున్న ప్రయత్నాలనుగురించి ప్రశ్నించగా తమ ఎటువంటి ప్రయత్నానికైనా సుముఖులమేనని ఆమె జవాబు చెప్పారు. ఈ ప్రయత్నాలు ఉభయపక్షాలకు అంగీకార యోగ్యంగా ఉండాలి. అయితే శాంతి సాధనకై తీసుకున్న తొలి చర్య ఏదయినా పరిణామానా దృఢత్వంతో తీసుకున్నదే కాగలదు" అని శ్రీమతి ఇందిర అన్నారు.

అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. హ్రీతో జరిగిన సమావేశం గురించి ఆమె ప్రస్తావించి, అది కేవలం వ్యక్తిగత సమావేశమేనని, తమకు ఎటువంటి సమస్యలు చర్చించబడలేదని అన్నారు.

భారత్ చైనా వివాదం పరిష్కారానికి గూడ తాష్కెంట్ ప్రకటన ధోరణిలో పరిష్కారం కనుగొనాలని వచ్చిన సూచన గురించి అడుగగా చైనా దురాక్రమణ ఇంకా వున్నదని, శాంతి గురించి యోచించే వాతావరణం ఏర్పడినా నాడు మనం ఆ విధంగానే చేయవచ్చునని, అయితే కొన్ని ముందు జరుగవలసి వున్నాయని జవాబు చెప్పారు.

శ్రీ శాస్త్రి పర్యటనకు నిర్ణయించిన ఫిబ్రవరి మొదటి వారంలో మీరు అమెరికా సందర్శించగలరా అని ఒక విలేకరి అడుగగా, తాము ప్రధాని పదవి స్వీకరించిన పిమ్మట తాము, శ్రీ జాన్సన్ కలసి ఈ విషయమై ఒక నిర్ణయం చేయవలసి వుంటుందని అన్నారు.

ఆఫ్రికన్ పత్రికలు ఇచ్చిన మహకారానికి శ్రీమతి ఇందిర కృతజ్ఞత తెలియజేశారు.

విజయ చిహ్నం అని ఇక్కడ సర్వత్రా భావిస్తున్నారు.

ఇక్కడినుండి వేలాది టెలిగ్రాంలు ఆమెకు వెళ్ళాయి.

ఇందిరకు ల. శాస్త్రి ఆశీర్వాదం

శ్రీమతి ఇందిర నేడు జన. 10—10, భవనానికి వెళ్లి శ్రీమతి లలిత శాస్త్రి ఆశీర్వచనాలు పొందారు.

పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ నాయకురాలిగా ఎన్నిక కానే శ్రీమతి ఇందిర రాష్ట్రపతి భవనానికి వెళ్లి డాక్టర్ రాధాకృష్ణన్‌ను సందర్శించారు. అక్కడనుండి స్వర్గీయ శాస్త్రి గృహానికి వెళ్లారు.

సత్యనారాయణసిన్హాచే ద్విపద

పార్లమెంటులోని సభ్యులలో నేటి సంధ్యాసమయం లలితలో పార్లమెంటు సభ్యులు నాయకత్వపు ఎన్నిక ఫలితాలకై ఎదురు తెన్నులు చూస్తూ కూర్చున్నారు.

ఈ ఆతృతను తగ్గించటానికై ఒక పాట గాని, ఒక కథగాని చెప్పమని రక్షణ మంత్రి శ్రీ చవాన్ తమతోటి మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాను కోరారు.

శ్రీ చవాన్ కోరికను శ్రీ సిన్హా తిరస్కరించి తమ చుట్టూ వున్న కొద్దిమందికి ఒక ద్విపద పాడి వినిపించారు. కడుపులో చేగులు అరుస్తుంటే, నోటివెంట భజనలు ఎలా వస్తాయి?

శ్రీమతి ఇందిరాగాంధితో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

ఇందిరాగాంధీకి ప్రపంచ ప్రముఖుల అభినందనలు

జాన్సన్ సందేశం: సోవియట్ వర్గాల హర్షం

వాషింగ్టన్, జనవరి 19: భారత ప్రధాన మంత్రిగా ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధిని అభినందిస్తూ, అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఒక సందేశం పంపారని 'వైట్‌హౌస్' నేడు ప్రకటించింది.

వైట్‌హౌస్ పత్రికా సంబంధాల కార్యదర్శి శ్రీ జార్జ్‌వైయర్స్ ఒక ప్రకటన చేస్తూ, అధ్యక్షభావిలో శ్రీమతి ఇందిరా గాంధి వాషింగ్టన్ వచ్చే అవకాశాలపై ఎట్టి నిర్ణయమూ లేదన్నారు.

భారత్ సుస్థిరతకు సూచన: న్యూయార్క్ వర్గాల వ్యాఖ్య

న్యూయార్క్, జనవరి 19—భారత నూతన ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నిక కావడం భారత సుస్థిరతను, స్వర్గీయ నెహ్రూ, శాస్త్రిల విధానం అనుసరించేందుకు కృత నిశ్చయాన్ని సూచిస్తున్నదని న్యూయార్క్‌వర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి ప్రధానిగా ఎన్నిక కావడం లంటే ప్రస్తుత దేశీయ, విదేశీ విధానాలను కొనసాగించడమే కాకుండా, దేశంలోని అల్ప సంఖ్యాక వర్గాలు, భాషా వర్గాలకు విశ్వాసాన్ని కలిగించడమని విశ్లేషించబడుతున్నది.

శ్రీమతి ఇందిరా గాంధి పెక్కు పద్ధతులు దేశాలలో, ముఖ్యంగా ఆఫ్రికాలో, తన తండ్రికి గల పలుకుబడి, గౌరవం, పద్ధతాన్ని వినియోగించుకోగలరని భావించబడుతున్నది.

సోవియట్ వర్గాల హర్షం

మాస్కో, జనవరి 19: శ్రీమతి ఇందిరా గాంధి భారత ప్రధానిగా ఎన్నిక కావడంపట్ల ఇక్కడ రాజకీయ వర్గాలవారు హర్షం ప్రకటించారు.

స్వర్గీయ జవహర్ నెహ్రూ రూపొందించినవి, లాల్‌బహదూర్ శాస్త్రి అనుసరించిన విదేశ విధానం, శాంతిని పరిరక్షించే విధానం, ప్రభుత్వ రంగాన్ని పటిష్టం చేయడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి విధానాలు కొనసాగుతాయని ఈ ఎన్నికవల్ల హామీ లభించినట్లు వారు భావిస్తున్నారు.

"ఆమె తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించినవి, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అనుసరించిన విధానాలే శ్రీమతి ఇందిర అమలు జరపగలదని అందరికీ తెలుసు. రాజకీయవేత్తగా శ్రీమతి ఇందిరాగాంధి గౌరవాన్ని, పలుకుబడిని సంపాదించారు. జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన పథంలో దేశాన్ని పడిపోనివడానికి ఆమె తగిన వ్యక్తిగా భావించవచ్చు" అని ఇజ్వెస్తియా వ్రాసింది.

యుగోస్లావ్ వర్గాల హర్షం

బెల్‌గ్రేడ్, జనవరి 19: భారత్ తొలి మహిళా ప్రధానిగా శ్రీమతిఇందిరాగాంధి ఎన్నిక కావడంపట్ల యుగోస్లావ్ వర్గాలవారు హర్షం వ్యక్తం చేశారు.

యుగోస్లావ్ అధికార పత్రిక "బోర్బా" నేటి సంచికలో శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్‌తో యువతరం వారికి తగిన ప్రతినిధి అనీ, ఆమె అభిప్రాయాలను కాంగ్రెస్‌లో వామపక్షం వారు బలపరుస్తారని పేర్కొన్నది.

శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నిక కావడం వల్ల దేశంలో సోషలిజం, విదేశాలపట్ల విలంబ విధానాలను కొనసాగించడంలో నెహ్రూ, శాస్త్రిల అడుగుజాడలను భారత్ అనుసరించగలదన్న హామీ లభించినదని ఆ పత్రిక వ్రాసింది.

నేపాల్‌రాజు సందేశం

రాజు మహేంద్ర శ్రీమతి గాంధికి ఒక సందేశం పంపుతూ "మీ ఎన్నిక పట్ల నేను, నా భార్య ఎంతో సంతసిస్తున్నాము. మా అభినందనలను స్వీకరించండి" అని తెలిపారు. తమ మంత్రిమండల సభ్యుల తరుపున శ్రీ భాసా శ్రీమతి గాంధిని అభినందించారు.

నేపాల్‌లో భారతరాయబారి శ్రీ శ్రీమన్నారాయణ్‌కూడా శ్రీమతి గాంధినిఅభినందించారు.

స్థానిక దినపత్రికలు నేడు శ్రీమతి గాంధి ఎన్నికను పతాక శీర్షికలో ప్రకటించినవి.

మౌంట్ బాటెన్ అభినందనలు

లండన్, జనవరి 19: భారత్‌లో ప్రధాని వైస్రాయ్ ఎరల్‌మౌంట్‌బాటెన్ నేడొక ప్రకటన చేస్తూ, శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికవల్ల భారత్‌పై సుస్థిర ప్రభావం ఏర్పడగలదని ప్రశంసించారు.

ఆమెకు రాజనీతిజ్ఞత, అనుభవం కలవని, ఆమెకు దేశీయ విషయాలు ప్రపంచ విషయాలు కుణ్ణంగా తెలుసునని, ప్రపంచంలో రెండవ పెద్ద దేశం అధినేతగా ఆమె తన స్థానానికి పాత్రలో విజయం సాధించాలని ఇంగ్లండ్ పౌరులంతా ఆకాంక్షిస్తున్నారని మౌంట్ బెటన్ అన్నారు.

నైరేరీ అభినందనలు

దారుస్సలాం, జనవరి 19: భారత నూతన ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికైన సందర్భంలో అభినందనలు తెలుపుతూ టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరీ నేడు సందేశం పంపారు.

జపాను అభినందనలు

టోక్యో, జనవరి 19: భారతనూతన ప్రధానిగా ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధిని జపాన్ విదేశాంగమంత్రిత్వ శాఖ నేడు అభినందించింది.

ఏదేశాంగశాఖ సమాచారకేంద్రం అధిపతి శ్రీ కెన్యానిసెకి ఒక ప్రకటన చేస్తూ శ్రీమతి ఇందిరాగాంధి స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి అభిమతానికి అనుగుణంగా వ్యవహరించి, ఆసియాలో శాంతి సుస్థిరత సాధనలో భారత్ ప్రాధాన్యం పెరిగేటట్లు చేయగలదని జపాన్ ఆశిస్తున్నదని చెప్పారు.

శ్రీమతి బండారనాయకే హర్షం

కొలంబో, జనవరి 19: ప్రపంచంలో మొదటిమహిళాప్రధానమంత్రి అయిన శ్రీమతి బండారనాయకే ఒక ప్రకటన చేస్తూ, తాను 1960 లో బెంగుళూరులో మాట్లాడుతూ ఈ సారి మహిళ ప్రధాని కావడం భారత్‌లో సంభవమని జోస్యం చెప్పానని, అది ఇప్పుడు నిజం కావడం తనకు సంతోషం కలిగించిందని అన్నారు.

శ్రీమతి బండారనాయకే శ్రీమతి ఇందిరా గాంధికి ఒక టెలిగ్రాం పంపుతూ భారత్ ప్రధానమంత్రి పదవికి ఆమె ఎన్నిక కావడం భారత్ భవిష్యత్తుకు, సింహళం, భారత మైత్రి సంబంధాలకు శుభసూచకమని అన్నారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు :
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.]
అంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.

శనివారం; జనవరి 22

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.15 సుగం సంగీత్ 8.15 సంకీర్తనం 8.30 పరుశుపేది.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి 2.00 సుగం సంగీత్ 2.20 చహల్‌పహల్ 3.30 బాలానందం.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడ వలె 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 పుస్తక సమీక్ష 7.45 నాటిక 8.00 కల్పంత 8.45 లలిత సంగీతం 9.30 వి. ఆర్. కృష్ణన్ 10 00 అ. భా. సంగీత కార్యక్రమము 11.05 జనగణమన.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.05 ఆర్. సరస్వతి 6.45 తుదిప్రేమదేగదే 6.55 ఆటల్ వాక్కు 7.00 వాద్యసంగీతం 7.15 త.వా. 7.30 సంగీతామృతం 8.15 వీణ 9.15 చిత్రగానం 9.45 రాగవిశక్కం 10.00 ఆర్. సరస్వతి 10.30 మధురగీతం 11.00 ప్ర

శ్రీమతి గాంధీ ఎన్నిక: ప్రతిపక్షాల విమర్శ

—శ్రీ శ్రీప్రకాశ హితవు

న్యూఢిల్లీ, జనవరి 20:

నూతన ప్రధానిగా ఎన్నికైన శ్రీమతి ఇందిరాగాంధీకి, భారత్‌లోని వివిధ రాజకీయ పక్షాల నాయకులు, తమ శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే స్వతంత్ర, జనసంఘం ప్రజాసోషలిస్టు, సంయుక్త సోషలిస్టు పార్టీలవారు మాత్రం తమ పార్టీల ధోరణిలో రకరకాలుగా విమర్శలతో కూడిన వ్యాఖ్యానాలు చేశారు.

శ్రీ నెహ్రూ కుమార్తెగా, శ్రీమతి ఇందిరకు ఆయనతో అందరికన్నా సన్నిహితత్వం ఉన్నదనీ, ఆ కారణముపల్ల ఆయన విధానాలు తోచులు ఆమెకే బాగా తెలిసి ఉంటాయనీ శ్రీ శ్రీ ప్రకాశ్ అన్నారు. అయితే జవహర్లాల్ నెహ్రూ విదేశాంగవిధానం, దేశీయాంగ విధానం మరికొంచెం ఉన్నదన్నారు. దేశ శ్రేయస్కర మైన విధానాలు ఆయన కుమార్తె శ్రద్ధతో అమలపరించగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ సహచరుడుగా, కుటుంబ సభ్యుడుగా, ఆమెకు క్లిష్టమైన పదవి బాధ్యతలలో విజయాన్ని ఆకాంక్షిస్తున్నామనీ, వ్యక్తిగత శుభాకాంక్షలు అభించాలని కోరుకున్నామనీ ఆయన చెప్పారు.

మసానీ విమర్శ

ప్రతిపక్ష సభ్యునిగా పాలకపక్షం అభ్యర్థుల వ్యక్తిత్వాలతో తమకేమీ ప్రమక్తిలేదనీ, గత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సమ్మతం అన్న వ్యక్తిగా తమకు శ్రీమతి గాంధి ఎన్నిక కలతంగం అందోళన కలిగిస్తున్నదనీ, అఖిల భారత స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పీ. ఆర్. మసానీ అన్నారు.

భారత్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనుగడ్వాన్ని అప్పజెప్పుటానికి వీరు తగినవారేనా అని ఆయన ప్రశ్నించారు.

వాజ్‌పాయ్ హర్షం

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకురాలిగా, మాతన ప్రధానిగా ఎన్నికైన శ్రీమతి గాంధికి విజయం కలగాలని ఆకాంక్షిస్తున్నామనీ, అతివాద మితవాద పక్షాల జోలి పట్టించుకోకుండా ఉంటే, ఆమె దేశంపట్ల తమ ధర్మాన్ని నిర్వర్తించగలరని, జనసంఘ నాయకులు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ అన్నారు.

గోరే హెచ్చరిక

ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిరాగాంధి ఎక్కడ కీష్ట సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందో, ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. గోరే అన్నారు. అసియా విషయములో తమ విధానాన్ని భారత్ దూరదృష్టితో పరిశీలించి, రష్యాకు తాను ఎంత సన్నిహితంగా వస్తుపరిచి కోరుతున్నదో నిశ్చయించుకోవాలని ఆయన అన్నారు. మంత్రివర్గ సభ్యులను ఎన్నుకొనటలోనూ, ప్రజానీకంలో ఆమె ఎన్నుకొనుగల సన్నిహిత సంబంధాలపైనా ఆమె విజయం ఆధారపడి ఉన్నదని ఆయన అన్నారు.

ఎస్. ఎన్. పి. విమర్శ

సమ్మత రీతి రాజకీయ జీవితాన్ని, సురిత అభ్యర్థులుగా కొనసాగించాలన్న వారి ఆశయం శ్రీమతి గాంధి విజయంతో తెరపడింది సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎం. జోషి అన్నారు.

పెట్టుబడిదారులు, స్వప్రయోజనపరులు అయిన వారి లాభంకొరకు, పేద్యవాదాన్ని పక్కనబెట్టి పంచవర్షాలపాటు అవమానించిన శ్రీ నెహ్రూ కార్యక్రమాన్ని అమలుపర్చేందుకు శ్రీ రామ్‌మనోహర్ లోహియా అన్నారు.

శ్రీమతి ఇందిర ఎన్నికను చూసి, ప్రజలు తమ బాధ్యతను గుర్తెరిగి, విధానాలకు పూర్వాలకు గోరీగావున్న కాంగ్రెసును అధికారం నుంచి తొలగించివేయాలని డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా అన్నారు.

అభివృద్ధి నిరోధక శక్తులన్నీ శక్తి రహితమైన వేళ మధ్య జరిగిన పోటీలో, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ తనకు కావలసిన వ్యక్తిని ఎన్నుకొన్నదని, ప్రజా సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యనిర్వాహకవర్గం సభ్యులు శ్రీ ఎం.ఆర్. దండవతే అన్నారు.

బలరాజ్‌మధోక్ వ్యాఖ్య

శ్రీమతి ఇందిర భారత ప్రధాని కావటం దేశానికి పెద్ద అపాయమనీ, వ్యక్తిగత పలుకుబడి మీద, ప్రజాస్వామ్యంమీద కాంగ్రెస్‌లోని వివిధ శక్తులు, అసితీతి సాధించిన వీరు అయినప్పటికీ, జనసంఘ కార్యదర్శి శ్రీ బలరాజ్‌మధోక్ అన్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకురాలిగా ఎన్నికైనందుకు తాము పంతోషిస్తున్నామని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే విప్పు ఇక్కడ అన్నారు.

అయితే శ్రీమతి గాంధి పదవులన్నీ శ్రీ మొరార్జీ పరాజయమే మరింత ముఖ్యమైనదనీ, కానీ ఆయనకు అన్ని వేళల్లో ఎలా వచ్చాయో ఆశ్చర్యకరంగా ఉన్నదనీ ఆయన అన్నారు.

శ్రీ కృపలానీ ఆశాభావం

లక్నో, జనవరి 19—ఆచార్య కృపలానీ ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుత దిగాశాలయుల పరిస్థితిలో దేశాన్ని ఉద్ధరించడం సమర్థురాలైన రాజకీయ నేతృత్వం హామీగా పనిచేయగలదని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ నాయకురాలిగా ప్రజాస్వామ్య పద్ధతులో ఎన్నిక జరగకుండా, పార్టీ పెద్దలు అధికారం చేపట్టటం ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమైనదా? కాంగ్రెస్ నాయకులు సమర్థవంతులయితే ఎక్కడైనా అయినా అన్నారు.

ఇందిర విజయం అనంతర దృశ్యాలు

న్యూఢిల్లీ, జనవరి 20 : విన్న మధ్యాహ్నం కాంగ్రెసు పార్లమెంటరీపార్టీకి నాయకురాలిగా ఎన్నికై, పార్లమెంటు భవనము ముఖద్వారంమీద శ్రీమతి ఇందిరాగాంధి బయటికి రాగానే అక్కడ విలేకరులు అశేష ప్రజానీకం 'ఇందిరాగాంధికి జై', 'జవహర్లాల్ నెహ్రూ బిందాబాద్' అని నినాదాలు చేశారు.

టూరులేని కారులో ఆమె తమ నివాసానికి వెడుతూండగా, ప్రజలు గులాబి రేకులను పుష్పగుచ్ఛాలను ఆమెపైకి విసిరివేశారు. తమ శిరోజాలకు అంటుకున్న గులాబి రేకులను ఆమె తీసివేశారు.

ఒక సందర్భంలో జనసందోహం తొక్కిడి ఎక్కువకాగా, పోలీసులు, భద్రతాదళం వారిని అదుపుచేయవలసి వచ్చింది.

మహిళా సంస్థల అభినందనలు

ఇక్కడవున్న వివిధ యువజన, మహిళా, శిశుసంస్థలు శ్రీమతి ఇందిర విజయానికి సమధికోత్సాహంతో హర్షం వెలిబుచ్చారు.

ఎన్నిక ఫలితం ప్రకటించిన కొద్ది నిముషాల తర్వాతనుంచి, ఆమె నివాసమైన 1, సఫ్దార్ జంగ్ రోడ్‌కు అభినందనలు శుభసందేశాలు రాసాగినవి. ఉదయమునుంచి అశేష ప్రజానీకం పార్లమెంటు భవనము ముందుచేరి, ఫలితం కోసం దాదాపు నాలుగు గంటలు ఎదురు చూశారు. శ్రీమతి ఇందిర విజయవార్త ప్రకటితంకాగానే ప్రజలు మహోత్సాహంతో హర్షధ్వానాలు చేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకురాలిగా శ్రీమతి ఇందిర తమ మొదటి ప్రసంగం చేసి తిరిగివచ్చి తమ స్థానంలో కూర్చోగానే, పార్లమెంటులోని మహిళా సభ్యులు ఆమెకు పుష్పమాలలు వేశారు. ఆమె ఎన్నికైనందుకు కొందరు తమ సంతోషం ప్రకటించగా, 'నా మనసు మనిషియటంలేదు' అని ఆమె చిరునవ్వుతో జవాబిచ్చారు.

ఆమెకు సమీపంలో ఉన్న శ్రీ ఎం.సి. చాగ్లా 'మీరు పూర్తిగా ద్విభాషా మాత్రాన్ని పాటించాలి' అని ఆమె ప్రసంగాన్ని ప్రశంసించారు.

ఎన్నిక తతంగం జరగటానికి నాలుగుగంటలు పట్టింది. అంతసేపూ మహిళా సభ్యులు ఆమెకు పళ్లు, పూలు, పాలు తెచ్చి ఇచ్చారు. శ్రీమతి కాలదాభాగ్యవ ఇచ్చిన పాలను శ్రీమతి గాంధి తాగుతూండగా ఒక ప్రెస్ ఫోటోగ్రాఫర్ ఫోటో తీశారు.

శ్రీమతి గాంధి తెల్లటి చీర కట్టుకుని, కాశ్మీర్ శాలువను కప్పుకుని కూర్చున్నారు. విజయవార్తను ఒక కాంగ్రెసు సభ్యుడు తీసుకువచ్చిందాకా ఆమె నిర్వికారంగా కూర్చున్నారు. రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ బి.ఎస్. పజక్ ఆ తర్వాత కొన్ని సెకెన్లకు విజయవార్త ప్రకటించారు.

విజయవార్తకు చిరునవ్వు నవ్వుతూన్న శ్రీమతి గాంధిని అభినందించటంకోసం పార్లమెంటు సభ్యులు, ఆమె పోటీలు తీయటానికి ఫోటోగ్రాఫర్లు ఆమెను చుట్టుముట్టారు.

యుగోస్లావ్ రెడ్ ఆరమీ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు శ్రీ హుసేన్ ఎల్‌షఫీ ఈ నెల 14 వ తేదీన శ్రీమతి ఇందిరాగాంధితో సంభాషించారు.

మొరార్జీకి వచ్చిన ఓట్లు: అగ్రనాయకుల ఆశ్చర్యం

నైతికవిజయం తనదేనని శ్రీ దేశాయ్‌వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 20 :

శ్రీమతి ఇందిరాగాంధీకి ముఖ్యమంత్రుల తోడ్పాటు పెద్ద పెట్టున లభించటం దృష్ట్యా, ఆమె విజయం ఖాయమని ముందుగానే తేలిపోయినా, శ్రీ మొరార్జీ దేశాయ్ స్వశక్తితో 169 ఓట్లు సంపాదించుకోవటం కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకు, ఆ మాటకువస్తే అధిష్ఠానవర్గానికి కూడా ఆశ్చర్యం కలిగించింది.

శ్రీ దేశాయ్‌కి మహా వస్తే 75 వోట్లు రావచ్చునని కాంగ్రెసు అధిష్ఠాన వర్గం భావించింది.

గుజరాత్‌లోవున్న వోట్లు 26 మాత్రమే కనుక, మిగిలిన 143 వోట్లు అన్ని రాష్ట్రాల నుంచి వచ్చినవనీ శ్రీ దేశాయ్ బలం అన్ని రాష్ట్రాలలోనూ ఎంతో కొంత కలదని స్పష్టం అవుతున్నట్టైంది.

తనకు నైతిక విజయం సమకూరిందనీ, తగ్గ వాదం నెగ్గిందనీ, ఎన్నిక ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ దేశాయ్ అన్నారు.

కాంగ్రెసులో శ్రీ దేశాయ్‌వర్గానికి ముప్పుందు తగు పరిణామ లభించవలసి ఉంటుందని, పార్టీలో కొందరుమంది అభిప్రాయపడుతున్నారు. పోటీ పరోక్షంగా ఏర్పడిన వైషమ్యాన్ని, వైషమ్యాన్ని తొలగించి, కేంద్రంలో మంత్రి రాజకీయాలు ప్రజలకుండా చూచేందుకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం కాయకర్తలా కృషిచేయగలదని భావిస్తున్నారు.

భారత ప్రజాస్వామ్యం శక్తివంతమైనదిగాను, నిర్దుష్టమైనదిగాను ఉన్నదనటానికి ఈ ఎన్నిక ఫలితం ఏకాకు నిదర్శనమని మొత్రం కూడా అంటున్నారు.

ఈ ఎన్నిక అనంతరము కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ న్యూఢిల్లీ నివాసం శ్రీమతి ఇందిరాగాంధి ఇంటికి వెళ్లి, ఆమెతో సుమారు 15 నిముషాలసేపు సమాలోచనలు జరిపారు.

మన్నారు సోమవారం పూర్తి అయిన తరువాత శ్రీమతి ఇందిరాగాంధి మంత్రివర్గం సభ్యుల పేరాలను ముఖ్య అధ్యక్షుడు ప్రకటించే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ దేశంలో పుస్తక ప్రచురణ పరిశ్రమ, ముఖ్యంగా పిల్లలకు దుల్లాంగం సమస్యలు ఎదుర్కొంటున్నదని ఆయన వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలో పిల్లవాళ్లు, గ్రంథాలయాలు మిత్రులు గురించి శ్రీ జనార్దన్ పుస్తకాలను రకరకాల వాళ్లకు విద్యావేత్తలతో ఒక సంఘాన్ని నియమించే విషయం పరిశీలించవలసిందిగా స్థానిక ప్రచురణ కర్తలకు సూచించారు. రాయితీ ఖరీదుగా రు.200 మించరు. ఈ పుస్తకాలు ప్రభుత్వం, ప్రభుత్వ అధ్యక్షులు గల సంస్థలు ప్రైవేటు సంస్థలు కలసి నిర్ణయించిన ప్రకారము ఒక సంస్థద్వారా రాష్ట్రంలోని పంపాయితీలకు పంపాలి.

లైసెన్స్ కార్యక్రమం, నేర పరిశోధనకు సంబంధించిన పుస్తకాలు మార్కెట్‌లోకి విడిగా రావడమను గురించి ప్రశ్నించగా ఈ సమస్య కోర్టులు తుల్యతనుసరించి ఉంటాయని శ్రీ జనార్దన్ అన్నారు. భారతదేశములో బాలల పుస్తకాల స్థితిని ఆయన ప్రశంసించి ఈ రంగంలో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నవన్నారు.

"నెహ్రూ విధానాలు ఇంకా బలపడ్డాయి"

కృష్ణమీనన్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 19—"శ్రీమతి ఇందిర విజయంవల్ల స్వర్గీయ నెహ్రూ విధానాలు ఇంకా బలం చేకూరింది" అని శ్రీ కృష్ణమీనన్ వ్యాఖ్యానించారు. సమగ్ర లౌకికవాదం దేశం, పార్లమెంటు క్లిష్ట సమయంలో చక్కగా వ్యవహరించాయని అన్నారు. ప్రపంచానికి తెలిపి వచ్చింది. కొత్త సభ్యుని సమస్యలు కొత్త కాదు. దేశమంతా ఆమెకు మద్దతు ఇస్తుందని." అని ఆయన ప్రకటించారు.

—:o:—

ఇందిర. కామరాజ్ సమాలోచనలు

న్యూఢిల్లీ, జనవరి 19—కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటి సాయంత్రం శ్రీమతి ఇందిరాగాంధి ఇంటికి వెళ్లి, ఆమెతో సుమారు 15 నిముషాలసేపు సమాలోచనలు జరిపారు.

మన్నారు సోమవారం పూర్తి అయిన తరువాత శ్రీమతి ఇందిరాగాంధి మంత్రివర్గం సభ్యుల పేరాలను ముఖ్య అధ్యక్షుడు ప్రకటించే అవకాశం ఉన్నదని అన్నారు.

సోమవారం ఇందిరాగాంధీ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 19 : (ప్రమాణ స్వీకారం చేయటం కుదరదు) శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన మంత్రివర్గ సభ్యుల మంత్రివర్గ సభ్యుల జాబితాను ఒకరోజు ముందుగా ప్రకటిస్తారు.

శ్రీమతి గాంధీకి జపాన్ ప్రధాని శుభాకాంక్షలు

"శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం క్రింద జపాన్, భారతదేశాల మధ్య సన్నిహిత మైత్రి, సహకారాలు పెంపొందే శకం ఆరంభం కాగలదని మేము ఎదురుచూస్తున్నాం" అని జపాన్ ప్రధానమంత్రి శ్రీ ఇసాకు సాటో పేర్కొన్నారు.

స్వర్గీయ లాల్‌బహదూర్‌శాస్త్రికి రాజకీయ వారసురాలుగా ఎన్నికైనందుకు శ్రీమతిగాంధిని అభినందిస్తూ, పంపిన సందేశంలో శ్రీ సాటో ఈ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

"మీ నాయకత్వంక్రింద మీ దేశం, ప్రజలు ఇతోధికమైన అభ్యుదయం సాధించే వీలు ఉంటుందని మేము గట్టిగా నమ్ముతున్నాం" అని కూడా జపాన్ ప్రధాని తెల్పారు.

—:o:—

జోహన్స్‌బర్గ్, జనవరి 18 : ఇందిరాగాంధి విజయవార్తను యిక్కడి భారతీయులు చాలా ఆనందంతో స్వీకరించారు. ఆమె యిన్నిక చరిత్రాత్మకమైన సంఘటన అని దర్బన్‌లోని ఒక భారతీయుల నాయకు డన్నారు.

నెహ్రూ, శాస్త్రి విధానాలు దృఢంగా అమలు

శ్రీమతి ఇందిరాగాంధి హామీ: తాష్కెంట్ ప్రకటనను పాటిస్తామని వాగ్దానం

న్యూఢిల్లీ, జనవరి 19 :

స్వర్గీయ నెహ్రూ, శాస్త్రిలు అనుసరించిన కాంగ్రెస్ మూలిక విధానాలకు భిన్నంగా తాను మెలగబోనని ప్రధానిగా నియమితురాలైన శ్రీమతి ఇందిరాగాంధి నేడు భారతి జాతికి వాగ్దానం చేశారు.

మవుళిక విధానాలను మరింత దృఢంగా అమలు జరుపవలసి వున్నదని తాను భావిస్తున్నట్లు శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. ఈ విధానాలలో కొన్నింటిని తగినంత దృఢంగా అమలుజరపలేదనే తాను భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

"ఈ విధానాలకు పార్టీ రాజకీయాలతో ముడి పెట్టటంవల్ల అయోమయం ఏర్పడుతున్నది. ఇవి పార్టీ సమస్యలుగా పరిగణించరాదు.

"భారత దేశాన్ని ఎదుర్కొనే పెక్కు సమస్యలు పార్టీ సమస్యలుకావు. అవి జాతీయ సమస్యలు. మనమంతా ఒక జాతిగా వాటిని పరిష్కరించాలి. ఇతర పక్షాలతో సంప్రదించటానికి యత్నిస్తాము. అత్యవసర పరిస్థితి కాలంలోపలే సహకారం పొందటం ఎంతవరకు సాధ్యమో యోచిస్తాము.

నే నెప్పుడూ భయపడను

ఇందిర వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 19—దేశంలోనూ, పార్టీలోనూ భయరహిత వాతావరణం పుష్కలంగా వుందని శ్రీ మొరార్జీ దేశాయ్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించవలసిందిగా పత్రికా విలేఖరులు నేడు శ్రీమతి ఇందిరను కోరారు.

తాను ఎప్పుడూ భయరహితులుమేనని, అయితే ఆ ప్రకటనలో ఇమిడివున్న ఆరోపణ భావం న్యాయ సమ్మతం కాదని ఆమె జవాబు చెప్పారు.

ఢిల్లీ తమిళ సంఘం ప్రతినిధులు ఇద్దరు చేసిన అభివాదాలకు తమిళంలోనే ప్రత్యభివాదం చేయటం ద్వారా శ్రీమతి ఇందిర ఆ ఇరువురికీ ఆశ్చర్యం కలిగించారు.

శ్రీమతి ఇందిర చిరునవ్వుతో 'వణక్కం' (నమస్తే) అని జవాబు చెప్పారు.

పుస్తక ప్రచురణకు సలహా సంఘం

ఏర్పాటు చేయడానికి

కేంద్రప్రభుత్వం యోచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20 : పుస్తక ప్రచురణ సమస్యలపై విద్యాశాఖకు సలహా తీర్చేందుకుగాను సలహా సంఘాలని ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం యోచిస్తున్నది.

పుస్తక ప్రచురణ సమస్యలలో అమెరికన్ నిపుణుడు, కేంద్ర విద్యాశాఖ సంబంధాలు అయిన శ్రీ ఆర్థర్ జనార్దన్ మొన్న ఇక్కడ పై విషయం వెల్లడించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రచురణ సంస్థల ప్రతినిధులు సమావేశంలో శ్రీ జనార్దన్ ప్రసంగిస్తూ, ముద్రణ పుస్తక ప్రచురణ పరిశ్రమ పద్ధతులలో, భారతదేశాల ప్రపంచంలోని కొన్ని దేశాలకు సమానస్థాయిలో ఉందనీ, అయితే పరిశోధన ప్రచురణలు మాత్రం తక్కువగా ఉన్నదని అన్నారు. ఈ దేశంలో పుస్తక ప్రచురణ పరిశ్రమ, ముఖ్యంగా పిల్లలకు దుల్లాంగం సమస్యలు ఎదుర్కొంటున్నదని ఆయన వివరించారు.

గ్రామీణ ప్రాంతాలలో పిల్లవాళ్లు, గ్రంథాలయాలు మిత్రులు గురించి శ్రీ జనార్దన్ పుస్తకాలను రకరకాల వాళ్లకు విద్యావేత్తలతో ఒక సంఘాన్ని నియమించే విషయం పరిశీలించవలసిందిగా స్థానిక ప్రచురణ కర్తలకు సూచించారు. రాయితీ ఖరీదుగా రు.200 మించరు. ఈ పుస్తకాలు ప్రభుత్వం, ప్రభుత్వ అధ్యక్షులు గల సంస్థలు ప్రైవేటు సంస్థలు కలసి నిర్ణయించిన ప్రకారము ఒక సంస్థద్వారా రాష్ట్రంలోని పంపాయితీలకు పంపాలి.

లైసెన్స్ కార్యక్రమం, నేర పరిశోధనకు సంబంధించిన పుస్తకాలు మార్కెట్‌లోకి విడిగా రావడమను గురించి ప్రశ్నించగా ఈ సమస్య కోర్టులు తుల్యతనుసరించి ఉంటాయని శ్రీ జనార్దన్ అన్నారు. భారతదేశములో బాలల పుస్తకాల స్థితిని ఆయన ప్రశంసించి ఈ రంగంలో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నవన్నారు.

రాష్ట్రంలో విద్యుత్ వినియోగంపై ఆంక్షలు

ప్రభుత్వం వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20 : రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వినియోగంపై కోత, విద్యుచ్ఛక్తి పరిస్థితి వివరిస్తూ ప్రభుత్వము నిన్న జారీచేసిన పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నది "జలవిద్యుదుత్పాదనకు ఉపకరించే రిజర్వాయర్లు ఎనిమిది నీటి పరిమాణ ప్రాంతాలలో ఈ ఏడాది వర్షాభావం ఏర్పడింది. తత్ఫలితంగా విద్యుచ్ఛక్తి నిల్వ దెబ్బతిన్నది. మాచ్‌ఖండ్ పథకం జలాశయం జలాశయంలో ఈ ఏడాది 10 శతకోటి మీటర్ల ఘనపుటడుగులు నీరు నిల్వ ఉన్నది. గత ఇదే సమయంలో ఇంతకు రెట్టింపు నీరు ఉన్నది. మిగులవిద్యుత్ వ్యవసాయానికి మళ్ళించ వలసినందుకు నీటిసరఫరా చేయకూడని నిర్ణయం చేయబడింది. అందువల్ల జలాశయం లోని నీరు ఎక్కువగా అయినట్లే విద్యుదుత్పాదన బాగా తెగుతున్నది. నిజాంసాగర్‌లోకూడా నీరు నిల్వలు తగ్గాయి. కొత్తగా ఉన్న నీటిని వెచ్చలు మరుటకు భూమి సాగుకు వినియోగిస్తారు. నీటి కొరతవల్ల విద్యుదుత్పాదన తాత్కాలికంగా నిలిపివేశారు.

"జల విద్యుదుత్పాదనకు ఉపయోగించబడుతున్న రిజర్వాయర్‌లో నీటికొరత కారణంగా విద్యుత్ కొరత ఏర్పడింది. ఇబ్బందులున్నప్పటికీ అవసరాలు తీర్చలేకపోతున్నాం.

"విద్యుత్ సరఫరా అత్యధిక పరిమాణంలో కేంద్రాలు రాత్రింబవళ్లు పని చేస్తున్నాయి. మద్రాసు, పైపారులనుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్నాం. జరిగాయి. వైజాగ్‌నుంచి హిందూపూర్‌లోగల మద్రాస్ రాష్ట్రంనుంచి చిత్తూరు లేదా కేంద్రాల వద్ద విద్యుచ్ఛక్తి తీసుకుంటున్నాము.

"ఇకా ఉండే కొరతను, వినియోగం తగ్గించుకోవడంద్వారా తీర్చుకోవాలి. ఈ వేళ 1వ తేదీనుంచి విద్యుచ్ఛక్తి వినియోగంపై ప్రభుత్వము ఆంక్షలు విధించింది. వ్యవసాయానికి ఉపయోగించే పంపు సెట్లు, ఇతర ప్రాథమ్యతగల పరిశ్రమలకు మినహా, వినియోగదారులందరికీ 30 శాతం కోత విధించింది.

రాష్ట్రపతితో కామరాజ్

న్యూఢిల్లీ, జనవరి 19—కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు రాత్రి రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను సమావేశమైనారు. 15 నిముషాలసేపు వారు చర్చించారు.

కేంద్ర పదోద్యోగులకు కరువుభత్యం పెంపు

త్వరలో ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 19—శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంతో ఏర్పడిన ప్రభుత్వం తీసుకునే తొలి చర్య కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యాన్ని హెచ్చించడమే కాగలదు.

గత 12 నెలలలోపూ ధరల సూచిక పరిధి 165 పాయింట్లకు పెరగటమే ఈ కరువు భత్యపు హెచ్చింపుకు కారణం.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యం హెచ్చింపు గురించి మంత్రివర్గ సమావేశంలో ఒక నిర్ణయం తాము ప్రతిపాదించగలమని పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీకి వ్రాసిన లేఖలో నందా మంత్రివర్గంలో ఆర్థిక మంత్రి శ్రీ సచీంద్ర చౌధురీ తెలియజేశారు.

కరువు భత్యం పెంపుదల 1965 డిసెంబరునుండి అమలులోకి వచ్చినట్లు పరిగణిస్తారు.

ఇందిర విజయానికి కామరాజ్ ఎత్తుగడలే ప్రధాన కారణం

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 19—కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలుగా శ్రీమతి ఇందిరాగాంధి విజయానికి శ్రీ కామరాజ్ ఎన్నికలవ్యూహాలు చేసిన వైవిధ్యం ప్రధాన కారణం.

నాయకత్వ పోటీలో అభ్యర్థులుగా నిలువగలరనుకొన్న వారిలో శ్రీమతి ఇందిరా గాంధి పేరు తొలి దశలో వినరాలేదు. శ్రీ కామరాజ్ లోగడ శ్రీ శాస్త్రి ప్రధానిగా ఎన్నికైన సందర్భంలోవలెనే ఏకగ్రీవ నిర్ణయం జరిపించాలని కాంక్షించారు. శ్రీ మొరార్జీ నాయకుడుగా ఎన్నిక కావటం ఆయనకు సమ్మతం కాదు.

నాయకత్వ సమస్యపై తర్జన భర్జనల తొలి దశలో శ్రీ నందా సైతం, తాత్కాలిక ప్రధానిగా కొనసాగాలని తలచారు. అయితే, ఏమైనా సరే ఎన్నికలో పోటీ చేయాలనే పట్టుదలను శ్రీ మొరార్జీ వ్యక్తపరిచారు. ఒక దశలో ప్రచారమైనట్లుగా శ్రీ చవాన్‌ను అభ్యర్థిగా శ్రీ కామరాజ్ నిర్ణయించి ఉండేవారే. కాని శ్రీ మొరార్జీ, శ్రీ జగ్‌జీవన్ రామ్‌లు సమైక్యమై ఆయనను వోడించగలరని భావించటం జరిగింది. అట్టి పరిస్థితిలో శ్రీమతి ఇందిరాగాంధి ఆ ప్రతిపాదనకైన అభ్యర్థిగా శ్రీ కామరాజ్‌కు తోచింది. గత వారంలో ఆమె పేరును తొలిసారిగా అభ్యర్థిగా బయట పెట్టారు.

ఆ మీదట శ్రీ చవాన్ వెంటనే రంగం నుంచి విరమించారు. శ్రీ నందాకూడ తమ ఆశను వదులుకొన్నారు. శ్రీ జగ్‌జీవన్ రామ్ మంత్రి వర్గంలో స్థానానికై పేరు పెట్టారనీ, ఆయనను కూడగట్టుకోవటానికై ఆ నిర్ణయానికి అప్పుకోవటం జరిగిందనీ భావించబడుతున్నది. ఇన్ని ఎత్తులు, పైఎత్తులు జరిగినా శ్రీ మొరార్జీ నేడు జరిగిన పోటీలో 169 వోట్లు సంపాదించుకోగలిగారు. శ్రీమతి ఇందిర కాక, మరొకరెవరైనా అభ్యర్థిగా ఉన్నా లేక శ్రీ కామరాజ్ వ్యూహాలు ప్రయోగించకపోయివున్నా శ్రీ మొరార్జీయే గెలుపొంది ఉండేవారనటం నిస్సంశయం.

నాగార్జున డాంపై షట్టర్లు

కేంద్రం అనుమతికై రాష్ట్రం వేచివున్నదట

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19—నాగార్జున సాగర్ డాంపై షట్టర్లను అమర్చటానికి కేంద్రం అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం వేచి వున్నదని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ షట్టర్లు అమర్చటంవల్ల రెండవ పంటలో అదనంగా 9 లక్షల ఎకరాలకు నీరు అందించగలదు. వీటికి 2 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదు. ఈ పని మొదలు పెట్టిన తరువాత పని పూర్తి కావటానికి ఒకటిన్నర సంవత్సరం పట్టగలదు. ఈ పథకం పూర్తి కాగానే అధికోత్పత్తికి విశేషంగా దోహదం కగలదు. ఈ ప్రాంతంలోని భూమిని చాలా మేలుకు పనికి నిష్టం చేయటం, నీరు అందగానే పాము మొదలు పెట్టే స్థితిలో వున్నది.

ఈ పథకం ఆంధ్రరాష్ట్రానికి నదీజలాల వివాదానికి సంబంధించినదికాదు. అందువల్ల ఇతర రాష్ట్రాల అధికారులతో చేసి చేసుకునే ప్రశ్నే ఉదయించదు.

—:o:—

కృషి సంస్థవారి వ్యవసాయ పరికరాల ప్రదర్శన

హైదరాబాద్‌లో ప్రదర్శన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16 : కృషి ఇంజ్ సంస్థవారు తయారుచేసిన ఆటోట్రాలీ, పిట్టలాలు జల్లే యంత్రం, భూమి చదునుచేసే యంత్రం, ప్రైయర్ మొదలైన వ్యవసాయ పరికరాలు నిన్న పాయంత్రం ఇక్కడి బేగంపేటలోని పబ్లిక్‌స్కూల్‌లో ప్రదర్శించారు.

అఖిలభారత లోహపరిశ్రమ ప్రతినిధులు, పత్రికా ప్రతినిధులు ఈ ప్రదర్శనను తిలకించారు. కర్మాగారాలు, గిడ్డంగులు, విద్యా సంస్థలు, దాక్టర్లు, రైల్వే స్టేషన్లలోగల పట్టాల రవాణాకు ఆటోట్రాలీ ఉపకరిస్తుంది. ఈ సంస్థవారు ఈ ఏడాది ఆటోట్రాలీలు మార్కెట్‌కు విడుదల చేయాలని నిశ్చయించారు.

మార్కెటింగ్ మేనేజరు శ్రీ శ్రీనాథ్ మాదధాషీ అతిథులందరు ఆహూతులకు స్వాగతం చెప్పారు.

బహుమతికైనా నాటకములు ఆహ్వానింపబడుచున్నవి

హిందీ, బెంగాలీ, మరియు తెలుగు భాషలలో స్వంతరచనలైయున్న పూర్తి నాటకములు మధ్య నిషేధమునకు సంబంధించిన (ప్రదర్శనకాలము ఒకటిన్నరగంటలు) ముద్రించియున్న లేక వ్రాసియున్న ప్రతులను 1966 ఫిబ్రవరి 28 తేదీలోపల జనరల్ సెక్రటరీ, ఆల్ ఇండియా ప్రొహిబి

సెలవు

గా. శ్రీలాల్ బహదూర్ శాస్త్రి అకాల మరణానికి దుఃఖ సూచకంగా జనవరి 21 వ తేదీ శుక్రవారం మా కార్యాలయానికి సెలవు. 22 వ తేదీ పత్రిక వెలువడదు.

మేనేజర్

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. పౌష బహు అమావాస్య శుక్రవారం

ముందు కర్తవ్యం

—:o:—

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి జరిగిన పోటీలో శ్రీమతి ఇందిరాగాంధీ విజయాన్ని పొందారు. ఇప్పుడు ఆమె భారత ప్రధానిగా నియమితులు. రాష్ట్రపతి ఆమెను నూతన మంత్రి మండలిని ఏర్పాటు చెయ్యవలసినదిగా కోరారు. ఇప్పటికే అందుతున్న వార్తలనుబట్టి, బహుశా సోమవారం నాడు శ్రీమతి గాంధీ మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చెయ్యవచ్చు.

దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత శ్రీ జవహర్ లాల్ నెహ్రూ, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ పదవులను నిర్వహించారు. ఇప్పుడు ఒక మహిళ భారత దేశానికి తృతీయ ప్రధాని అవుతున్నారు ఈ గౌరవం శ్రీమతి గాంధీకి లభించింది. ఇది అపూర్వ విశేషం.

శ్రీమతి గాంధీ కాంగ్రెసు అధ్యక్షురాలుగా, కాంగ్రెసు కార్యవర్గం సభ్యురాలుగా శ్రీ శాస్త్రి హయాములో మంత్రిగా అటు సంస్థలోను, ఇటు ప్రభుత్వంలోనుకూడా అనుభవాన్ని గడించుకొని వున్నారు. అయితే అవి ఏవీ ఇప్పుడు ఆమె నిర్వహించవలసిన ప్రధాన మంత్రి పదవి అంతటి గురుతరమైన కార్యతగల పదవులు కావు. ఇప్పటి, ఈ పదవిలో ఆమె నిర్వహించవలసిన కర్తవ్యము, కార్యత - శ్రేష్టము, కష్టము అలాంటివి.

శ్రీమతి గాంధీపాలు, ఆమెను నాయకత్వపు పోటీలోనికి తీసుకొచ్చిన వారేమి ఒక్క విషయాన్ని గ్రహించవలసి ఉంది శ్రీమతి గాంధీకి ఈ పోటీలో 355 ఓట్లు, శ్రీ మొరార్జీ దేశాయ్‌కి 169 ఓట్లు పడ్డాయి. తేడా 186 ఓట్లు. అయితే పరిశీలకులు చెప్పుతున్నదాన్నిబట్టి శ్రీమతి గాంధీకి పడిన ఓట్లలో 80 ఓట్ల దాకా శ్రీ జగజీవన్ రామ్ వర్గానికి చెందినవని తెలుస్తున్నది మరి శ్రీ జగజీవన్ రామ్ చివరిదాకా ఎటువైపుకు మొగ్గకుండా, ఆఖరి క్షణంలో తమ మనస్సును ప్రకటించారు కాబట్టి ఈ 80 ఓట్లు తీసివేస్తే శ్రీమతి గాంధీకి 275 ఓట్లు మాత్రమే నిజంగా వచ్చినట్లు ఇప్పుడు భావించవలసి ఉంది. అప్పుడు శ్రీమతి గాంధీకి లభించిన మెజారిటీ 106మాత్రం గానే లెక్క వేయాలి

అంతేకాక శ్రీ మొరార్జీకి 169 ఓట్లు వచ్చాయంటే, అవి ఆయన సొంతశక్తి మీద, బలం మీద వచ్చాయి. రాష్ట్ర ముఖ్యమంత్రుల అండగాని, కాంగ్రెస్ సంస్థ తాలూకు ఇతర నాయకుల అండగాని ఆయనకు లేదు అనగా ఇప్పటి అధికార అభ్యర్థి, అనధికార అభ్యర్థి అన్న తేడా వచ్చి చేసింది. పైగా శ్రీ మొరార్జి ఏ రకమైన అధికారంలోనూ లేకుండా, పైపేర్కొన్న విధంగా ఎవరి అండ లేకుండా ఇన్ని ఓట్లు సంపాదించ కలిగారు. శ్రీమతి గాంధీకి ఆయనకు లేని ఈ మద్దతులన్నీ ఉన్నాయి. అందువల్ల శ్రీ మొరార్జి ఇప్పుడు ఈ పోటీలో ఇన్ని ఓట్లు సాధించకలగడం గొప్ప విశేషం. అది ఆయన పలుకుబడికి అయిన యిందు పార్టీలోగల మన్నన కు గుర్తు.

ఇప్పుడు ఈ ఇరువురికీ వచ్చిన ఓట్లను రాష్ట్రాల సంఖ్యను బట్టి సగటుగా లెక్కకట్టి చూచినా, రాష్ట్రాల్లో కూడా ఆయన బలం అల్పంగా ఏమీ లేదని తేలుతున్నది. పార్టీ నాయకురాలైన శ్రీమతి గాంధీయే కాక, ఆమె వెనుక ఉన్న ఇతర నాయకులు కూడా ఈ విషయాన్ని గ్రహించడం మంచిది.

ఇప్పుడు ఈ పోటీ జరగటం అన్నది చాలా మంచిదనిపిస్తున్నది ఏకగ్రీవంగా ఎన్నిక అవగానే పార్టీలో ఎవరికి ఎంత పలుకుబడి ఉన్నదీ తేలిపోదు కాదు పైగా ఈ ఏకగ్రీవ అభిప్రాయ వద్దతి నాయకత్వపు పోటీ నుంచి వారినీ వీరినీ తోసి పెయ్యడానికి తప్ప నిజంగా ఏకగ్రీవ అభిప్రాయ సాధనకు అయిన పద్ధతులుగా ప్రయోగించబడి లేదు కాగా పోటీవలన శ్రీ మొరార్జి దేశాయ్ కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నే కాక, కాంగ్రెస్ సంస్థలో కూడా అందరికీన్నా అధికులైనట్లు తేలింది.

దీనివలన శ్రీ మొరార్జికి స్థానం లేకుండా ప్రధానత్వాన్ని ఏర్పాటుచేస్తే అది ప్రశస్తమైన పద్ధతి కాజాలదని తేలిపోతున్నది పార్టీ నాయకత్వం ఎన్నికలో అయినకు వచ్చిన ఓట్లను బట్టి మంత్రివర్గంలో అయినకు ముఖ్యస్థానం పార్లమెంటరీపార్టీ ఉప నాయకత్వం ఇవ్వడం ఉచితంగా ఉంటుందని ఈ విషయాన్ని శ్రీమతి గాంధీ వెనుక ఉన్నవారు గ్రహించడం అవసరమని పరిశీలకులు భావిస్తున్నారు అంతేకాక మంత్రివర్గం నిర్మాణం వ్యవహారంలో, నాయకత్వం వ్యవహారంవలెనే, ముఖ్యమంత్రుల ప్రమేయం అంటూఉంటే, అది మన రాజ్యాంగ ధర్మానికి విరుద్ధం కాగలదనికూడా భావిస్తున్నారు. ఈ అన్ని విషయాలను శ్రీమతి గాంధీయేమి, ఆమెకు బయటనుండి మద్దతు ఇస్తున్నవారుయేమి గ్రహించవలసిన అవసరం ఉంది.

దేశం ఎదుర్కొంటున్న సమస్యల దృష్ట్యా, పార్టీలోని పరిస్థితి దృష్ట్యా మంత్రివర్గంలో శ్రీ మొరార్జి దేశాయ్‌కూడా ఉండాలని అయిన అట్లా మంత్రివర్గంలో చేరడానికి అనువైన పద్ధతి ఇప్పుడు అనుసరింపబడాలని విజ్ఞులు భావిస్తున్నారు.

శ్రీమతి గాంధీపాలు, ఆమె వెనుకవున్న ఇతరులేమి పార్టీలో సమైక్యత, దేశంలో ఐకమత్యం అవసరం అన్న సంగతిని అంగీకరిస్తున్నారు. అందుకు మొరార్జిని ఉప నాయకత్వంతోను మంత్రివర్గంలో ముఖ్యమైన స్థానంతోను గౌరవించడంకన్నా మార్గాంతరం లేదని ఇక్కడ అందరూ గ్రహించడం విజ్ఞత కాగలదని పార్టీ నాయకత్వపు ఎన్నికి సందర్భంగానే విదితమయింది. ఈ ఎన్నికి వలన తేలిన ప్రధానాంశాలలో ఇది ఒకటి. దీనిని పాటించడం ముఖ్యంగా తోస్తుంది.

శాస్త్రి శాంతి సంస్థ

న్యూఢిల్లీ, జనవరి 19: "శాస్త్రి శాంతి సంస్థ"నొకదానిని స్థాపించి, ప్రపంచ శాంతికై విశేష కృషి చేసువారికి ప్రతి సంవత్సరమూ ఒక లక్ష రూపాయల బహుమతి యివ్వాలని, పంచ్యమంత్రులు ప్రధానిగా ఎన్నికయిన శ్రీమతి ఇందిర పార్లమెంటు ఒక సమావేశంలో నిశ్చయించారు.

ఈ సమావేశాన్ని పశ్చిమబెంగాల్ పీపుల్స్ పార్టీవారు మధ్యప్రదేశ్ భవన్‌లో ఏర్పాటు చేశారు. స్వర్గీయ శాస్త్రికి ఉచిత రీతిన స్మృతి చిహ్నం ఏర్పాటు చేసే విషయం చర్చించటానికి యీ సమావేశం ఏర్పాటు చేశారు. పశ్చిమబెంగాల్ పీపుల్స్ పార్టీ శ్రీ శాస్త్రి అధ్యక్షుడుగా ఉండేవారు.

కనీసం 20 లక్షల రూపాయల నిధి వసూలు చేయటానికి యీ సంస్థ నిర్ణయించింది.

మొరార్జీకి ఓట్లు

(1 వ పేజీ తరువాయి)

పట్లు తెలుస్తుంది" అని శ్రీ కామరాజు సమాధానం చెప్పారు.

ప్రశ్న : పార్టీలో భయకంపిత వాతావరణం వుండలేదని శ్రీ దేశాయ్ అంటున్నారు గదా ?

శ్రీ కామరాజు : భయం ఎందుకు ? ఎవరిని చూసి భయం ? ఎవరూ భయపడుతున్నట్లైతే భయరాహిత్యాన్ని గురించి మాట్లాడుతారు.

ప్రశ్న : తమ అభ్యర్థి గౌరవానికి అనుగుణంగా ప్రవర్తించలేదని శ్రీ దేశాయ్ అన్నారు. అయిన ప్రవర్తన్ని మీరు ఏరీతిలో నిర్వచించవచ్చునుకొన్నారు ?

శ్రీ కామరాజు : మిగిలిన వారికి అభ్యర్థి గౌరవం లేదనా దీని అర్థం ?

శ్రీమతి ఇందిర మంత్రివర్గంలో మీరు మరల మంత్రులు వుండగలరా ? అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆ విషయం అమెనే అడుగమని శ్రీ కామరాజు చెప్పారు.

నేటి పాలకుల్లో అనేకమంది ముఖ్యమంత్రులూ, పార్టీ కార్యకర్తలూ శ్రీ కామరాజు గృహానికి వెళ్లి అయినకు పుష్పహారాలు అలంకరించి తమ అభినందనలు తెలిపారు.

శ్రీ కమలాపతి త్రిపాఠి ఆధ్వర్యంలో కొంతమంది కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ కామరాజును కలుసుకొని శ్రీమతి ఇందిర విజయం "పాఠకుల పొరపాటు" విజయమని అభివర్ణించారు.

ఇందిరాగాంధి భావం

169 ఓట్లను పొందిన శ్రీ మొరార్జీ దేశాయ్ అభిప్రాయం గురించి మీ అభిప్రాయమేమిటని ప్రశ్నించగా శ్రీమతి ఇందిరాగాంధి యిలా అన్నారు: "మరే ఇతర ఎన్నికలు ఇది భిన్నమైనది కాదు. కొన్ని సందర్భాలలో మెజారిటీ తక్కువ శాతాలు రంగంలో ప్రవేశిస్తాయి. సమస్య దగ్గరపడిన పార్లమెంటు సభ్యులకేగాక, చాలా కాలంగా మేము పడ్డాము అనుకుంటూ వచ్చిన దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలకు కూడా నేను వారిప్రజలతో కృతజ్ఞత తెలుపుతున్నాను."

ప్రశ్న: ఈ నాయకత్వ ఎన్నికవల్ల పార్టీ లోపలి పరిస్థితి ?

శ్రీమతి ఇందిరాగాంధి: "భవిష్యత్తులో ఏమి జరుగుతుందో నిర్ణయించుకోవటం కష్టం. అయితే మేము వైరుధ్యాలు ఉండవని ఆశిస్తున్నాను."

ఇట్టి ఎన్నికలలో శ్రీ మొరార్జీ సూచించినట్లు భయంకరమైన వాతావరణాన్ని నెలకొల్పే కృషి చేయకపోవటం అగ్యం ఉన్నదా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

శ్రీమతి ఇందిరాగాంధి: "నేనెప్పుడూ నిర్భయత్వాన్ని పాటిస్తాను. అయితే ఈ వ్యాఖ్యలో ఇమిడివున్న అర్థం: పూర్తిగా సరియైనదిగా కాదు".

ప్రశ్న: శ్రీ మొరార్జీదేశాయ్‌కి అనుకూలంగా వోటు చేసినవారంతా కాంగ్రెస్ పార్టీలో ఒక ప్రత్యేక వర్గంగా వ్యవహరిస్తారని మీరు భావిస్తున్నారా?

శ్రీమతి ఇందిరాగాంధి: అలాగని నేను అనుకోవటం లేదు.

—:o:—

ఆసియా అభివృద్ధి బ్యాంకిలో బ్రిటన్ పెట్టుబడి 300 లక్షల డాలరు

లండన్, జనవరి 20 : ఆసియా అభివృద్ధి బ్యాంకులో బ్రిటిష్ ప్రభుత్వం 300 లక్షల డాలర్ల సొమ్మును పెట్టుబడి పెడుతుంది.

విదేశాల అభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వశాఖ నేడిక్కడ ఈ విషయాన్ని ప్రకటిస్తూ, ప్రభుత్వ నిర్ణయాన్ని పార్లమెంటు ఆమోదించవలసివుందన్నారు.

తాష్కెంట్ ప్రకటనతో రష్యాకు ఆసియాలో ప్రాముఖ్యం

తాష్కెంట్‌లో భారత, పాకిస్తాన్ సమావేశం తర్వాత, భారత పాకిస్తాన్‌ల సంయుక్త ప్రకటన ద్వారా సోవియట్ రష్యా ఆసియాలోను పలుకుబడి గల రాజ్యంగా పరిణమించింది.

ఆసియాలోనే, సోవియట్ యూనియన్ తన సమ్యవర్తిత్వ ప్రయత్నాలవల్ల భారత ఉపఖండంలోను, ప్రధానమయినది అయిందని పరిశీలకులు గ్రహించారు.

సిరాంబేమేయింటంటే, సోవియట్ రష్యా రాజకీయ ఆర్థిక స్వరూపంలో భారత పాకిస్తాన్ ఉపఖండంలో లక్ష్య వేయడం జరిగిందనే వాస్తవాన్ని ఇమిడ గుర్తించక తప్పదన్న సంగతి సోవియట్ యూనియన్ సహకరించే న్యూఢిల్లీ, రావల్పిండిల మధ్య ఎలాటి ఒడంబడిక ఇకమీద కుదరదనే విషయం సులభం మరువరాదు.

తాష్కెంట్ సమావేశంలో సోవియట్ యూనియన్ పలుకుబడి పాకిస్తాన్‌కూడా పెరిగింది. దీనిని తగ్గించడం పెకింగ్‌కు ఇష్టంలేదు సహ్యంకాదు. కాశ్మీర్‌లో ఉత్తరోత్తరా జరిగే సంఘటనలవల్ల పాకిస్తాన్ పూర్తిగా ఆధారపడవలసి ఉంటుంది. దీనిని చైనా ఆర్థిక సహాయంగాని, సైనిక సహాయంగాని తగ్గించలేవు.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌కు భారత ప్రభుత్వంతో సమాధానాలు ఇవ్వాలనడంలో తాము రష్యాను బలవంతంచేసి ఒప్పించామని, కాశ్మీర్ విషయంలో భారత ప్రభుత్వాన్ని రష్యా బహిరంగంగా సమర్థించకుండా చేశామని పాకిస్తానీలు భావించేస్థితిలో అది సహాయకరంకాదు.

"కృష్ణన్ కాలంలో మాకు కాశ్మీర్‌పై మాట్లాడే అవకాశమేలేదు. మేము సాధ్యమైనవాదులమని, అమెరికా చేతి కీలు బొమ్మలమని అన్నారు. ఇప్పుడు సోవియట్ విధానం మారిందన్న సంగతి అందరికీ తెలిసిందే. రష్యావారు వాస్తవికవాదులు, కార్యవాదులు. కనుక వారు కాశ్మీర్ సమస్య ఉన్నదనే విషయం గుర్తించారు" అని ఒక పాకిస్తాన్ ఉన్నతాధికారి అన్నారు. ఆసియా లోపలిదనా, పాకిస్తానీలు సహకారం కోసం మాస్కోకు పరుగెత్తుతారు.

సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వం తాష్కెంట్ ప్రకటనతోనే ముగిసిపోలేదని, ఇంకా నిరంతరంగా కొనసాగుతుందని రావల్పిండి అభిప్రాయపడ్డట్టు స్పష్టమవుతున్నది.

భారతదేశ దృష్టిలో అలాటి సమ్మకానికి అస్కారమేమీలేదు. సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వం తేలం తాత్కాలిక ప్రయోజనాలకేనని, ఉభయ దేశాల మధ్య శాంతి సామరస్యాలు కుదిర్చి, పెరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని అణచివేయడమే సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వ ప్రయోజనమని భారతదేశంలో అభిప్రాయాలు వ్యాపించి ఉన్నాయి.

భారత పాకిస్తాన్ ఉపఖండాన్ని పీడించే ప్రధాన వివాదాలను చాల విజయవంతంగా సోవియట్ యూనియన్ గ్రహించి వాటి పరిష్కారానికి ప్రయత్నించింది. కాని పాకిస్తాన్ ఒక దశ వరకు వాటి ప్రాధాన్యాన్ని గుర్తించడానికి అంగీకరించలేదు. ఆఖరుకు ప్రధాని కోసిగిన్ తన పలుకుబడిని ప్రత్యక్షం చేసి యోగించవలసి వచ్చింది. అప్పటికైనా పాకిస్తాన్ తాష్కెంట్ ప్రకటన వాస్తవ స్వరూపాన్ని అవగాహనచేసింది.

భారత ప్రభుత్వం దృక్పథంలో తాష్కెంట్ ప్రకటన పెద్ద విజయమేమీకాదు. కాని, అన్ని పర్యవసానాలు అది సంతృప్తి కలిగిస్తుందన్నదిమాత్రం వాస్తవం.

అయితే, పాకిస్తానీలు మాత్రం తాష్కెంట్ ప్రకటనను తమ అభిప్రాయాలకు అనుగుణంగా వ్యాఖ్యానించుకోడానికి ప్రయత్నించవచ్చు. కాశ్మీర్ విషయంపై పాకిస్తాన్‌నుంచి అప్పుడే పొచ్చరికలు వస్తున్నాయి.

భారతదేశంలో నూతన ప్రధాని ఎన్నిక జరిగేదాకా వేచివుండి, తర్వాత కాశ్మీర్ సమస్యపై పూర్తిగా తన దృష్టిని కేంద్రీకరించడానికి పాకిస్తాన్ ఎత్తులు వేస్తున్నట్టు పాకిస్తాన్ చాకచక్యం గ్రహించిన రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ ప్రకాశ్ చంద్ర

సంబంధాలు యథాతథంగా నెరవుకోవాలని, భారతదేశంలో ప్రజాభిప్రాయం అనుకూలం కావడంకోసం బంధప్రయోగం విరమించాలని కూడా సోవియట్ యూనియన్ పాకిస్తానీలకు స్పష్టంగా చెప్పింది. అంటే, భారత దేశంపై ఎక్కుపెట్టిన ఆయుధాలను దించడానికి అన్నకుంటంతమాత్రాన పోయేది ఏమీలేదని సోవియట్ యూనియన్ పాకిస్తానీలకు సూచనప్పింది. భారతదేశంతో వివాద విషయాన్ని సంప్రదింపులు జరపడానికి సరిగిన రాజనీతిజ్ఞులతో, చతురతతో వ్యవహరించవచ్చునని తెలియజెప్పింది.

సోవియట్ నాయకులు పాకిస్తానీలను సంతృప్తి పరిచడానికి కాశ్మీర్ విషయంలో ఏదోచెప్పినా హామీ ఇచ్చారేమో తెలియడం లేదు. అలాటిది జరిగి ఉండదు.

అయూబ్ ప్రభుత్వానికి ఇప్పటికి సోవియట్ యూనియన్‌పై భారత, పాకిస్తాన్ ఉపఖండంలో రక్షక దేవతగా గురి ఏర్పడిందనడం స్పష్టం. అందువల్ల కాశ్మీర్ విషయాన్ని చర్చించే విధానంలో త్రీప్రజెడాలు పాకిస్తాన్ అధ్యక్షుడి వారు అన్నారు.

అలీ కాశ్మీర్ సమస్యపై ఆధారపడివున్న దన్నట్టు వాదించారని కూడా రష్యావారు ప్రెసిడెంట్ అయూబ్ పరివారంతో గట్టిగా వాదించారు. పాకిస్తాన్ భారతదేశంతో స్నేహ సంబంధాలు యథాతథంగా నెరవుకోవాలని, భారతదేశంలో ప్రజాభిప్రాయం అనుకూలం కావడంకోసం బంధప్రయోగం విరమించాలని కూడా సోవియట్ యూనియన్ పాకిస్తానీలకు స్పష్టంగా చెప్పింది. అంటే, భారత దేశంపై ఎక్కుపెట్టిన ఆయుధాలను దించడానికి ఒప్పుకున్నంతమాత్రాన పోయేది ఏమీలేదని సోవియట్ యూనియన్ పాకిస్తానీలకు సూచనప్పింది. భారతదేశంతో వివాద విషయాన్ని సంప్రదింపులు జరపడానికి సరిగిన రాజనీతిజ్ఞులతో, చతురతతో వ్యవహరించవచ్చునని తెలియజెప్పింది.

సోవియట్ నాయకులు పాకిస్తానీలను సంతృప్తి పరిచడానికి కాశ్మీర్ విషయంలో ఏదోచెప్పినా హామీ ఇచ్చారేమో తెలియడం లేదు. అలాటిది జరిగి ఉండదు.

అయూబ్ ప్రభుత్వానికి ఇప్పటికి సోవియట్ యూనియన్‌పై భారత, పాకిస్తాన్ ఉపఖండంలో రక్షక దేవతగా గురి ఏర్పడిందనడం స్పష్టం. అందువల్ల కాశ్మీర్ విషయాన్ని చర్చించే విధానంలో త్రీప్రజెడాలు పాకిస్తాన్ అధ్యక్షుడి వారు అన్నారు.

చలన చిత్ర వార్తలు

'భక్త పోతన' చిత్రంలో పద్మిని కూచిపూడి నృత్యం

ఈ మధ్య భరణిస్టూడియోలో ఘంటసాల, మాధవపెద్ది పాడగా వాలుగు పాటలను రికార్డింగ్‌చేశారు. శ్రీనాథపాత్రధారి ఎన్.టి. రామారావుతో చిత్రీకరిస్తారు.

పమ్మక్రాల రాఘవాచార్య వ్రాసిన ..... 'ఏన్నో కోరెనురా' పాటను శ్రీమతి పి. సుశీల పాడగా రికార్డింగ్‌చేశారు. ఈ పాటను పద్మిని కూచిపూడి పద్ధతిలో నృత్యంచేస్తూ పాడుతుంది. ఈ నృత్యం 'మత్యాల శాల'లో జరుగుతుంది. పూర్తిగా ఫ్లోర్ అంతా ఈ 'మత్యాల శాల' సెట్టు కనులపండువుగా వేశారు. కళాదర్శకుడు తోట తరణి, నృత్యం శ్రీ వనుమర్ని కృష్ణమూర్తి కూర్చువేశారు. శ్రీనాథ ప్రియురాలు హేమాంగినిగా పద్మిని ఈ చిత్రంలో నటిస్తుంది.

ఇంకా ఈ చిత్రంలో గుమ్మడి, అంజలీదేవి, శాంతి, పారనాథ్, బాలయ్య, చలం, ప్రభాకరరెడ్డి, రాజబాబు, వాడ్రేవు సత్యరాజు, బేబి రోహిణి, జయశ్రీ మొదలగువారు నటిస్తున్నారు.

ఫిబ్రవరిలో గోదావరి ప్రాంతంలో జరిగే అవుట్‌డోర్ షూటింగ్‌తో ఈ చిత్ర నిర్మాణం పూర్తి అవుతుంది.

ఈ చిత్రానికి సంగీత దర్శకుడు—ఎస్. రాజేశ్వరరావు, నిర్మాత—టి. విశ్వేశ్వరరావు, దర్శకుడు—జి. రామినీడు.

'ఆత్మగౌరవం'

అన్నపూర్ణాపిక్చర్స్‌వారు నిర్మించిన 'ఆత్మగౌరవం' చిత్రం పూర్తి అయి సెన్సార్‌కూడా చేసుకొంది. త్వరలోనే రీరికార్డింగ్ జరిపిస్తారు. ఫిబ్రవరిలో విడుదల కాబోయే ఈ చిత్రంలో వాగ్దేశ్వరరావు కథానాయకుడు. ఇంకా ఈ చిత్రములో గుమ్మడి, చలం, రేలంగి, అల్లు రామలింగయ్య, కాంచన, రాజశ్రీ, కాంతారావు, శాంతి (గెస్టు)గా నటించారు.

ఈ చిత్రానికి సంగీత దర్శకుడు—ఎస్. రాజేశ్వరరావు, దర్శకుడు— కె. విశ్వనాథ్, నిర్మాత—దుక్కిపాటి మధుసూధనరావు.

త్వరలో 'వీరపూజ' రికార్డింగ్:

విజయసారథి వారు తొలిసారిగా జానపదచిత్రం తీయడానికి సర్వ సన్నాహాలు చేశారు. ఆ చిత్రానికి 'వీ పూజ' అని నామకరణం కూడా చేశారు. ముడిఫిలిం కొరతవల్ల షూటింగ్ వారుదా వేళుడం జరిగింది. మొదటిలో ఈ చిత్రం 55 రోజులలో పూర్తి చేయాలని నిర్మాత శ్రీ పి. కేశవులు చౌదరి ఆశయం.

త్వరలోనే రికార్డింగ్ జరిపించి వెంటనే షెట్టుపైకి వెళుతున్నారు.

ఈ చిత్రంలో కాంతారావు, బాలయ్య, పద్మశ్రీ నాగయ్య, రేంగి, బాలకృష్ణ, టి. జి. కృష్ణ, లింగమూర్తి, రాజశ్రీ, కాంచన, జి. వరలక్ష్మి, గిరిజ మొదలగువారు నటిస్తారు.

రచన : పీటూరి, సంగీతం : ఘంటసాల దర్శకత్వం : అమంచర్ల శేషగిరిరావు ఏపిస్తారు.

మద్రాసులో ఇటీవల కూచిపూడి నృత్యాల ప్రదర్శన యిచ్చిన కుమారి యడవల్లి రమ.

'నిజానిజాలు' చిత్రంనకు రెండు పాటలు రికార్డింగ్

సమర్పణఫిలిమ్స్ తీస్తున్న సాంఘికచిత్రం 'నిజానిజాలు'లో వినియోగించేందుకు శ్రీమధ్య కోసరాజు వ్రాసిన రెండు పాటలను రికార్డింగ్ చేశారు. ఒకటి ఘంటసాల, పి. సుశీల పాడిన యుగళగీతం. మరొకటి ఘంటసాల, వసంత మరికొంతమంది తోపాడిన కోరస్ గీతం.

ఈ నెలాఖరులోగా మొదటి సెట్ వేసి, షూటింగ్ ప్రారంభిస్తారు. దానిలోనే యీ రెండు పాటలను చిత్రీకరిస్తారు. సంగీతం : విజయా—ఆనంద్. దర్శకత్వం : తాపీచాణక్య.

'ఖడ్గతిక్కన'గా శ్రీ ఏ. నాగేశ్వరరావు

శ్రీ కమలాఫిలిమ్స్‌వారు తొలిసారిగా 'ఖడ్గతిక్కన' చారిత్రాత్మకచిత్రాన్ని నిర్మించే సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంతో కథానాయకుడుగా శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కనిపిస్తారు. మిగిలిన నటీనటుల ఎన్నిక జరుగుతుంది. మాటలు, పాటలు : శ్రీ ఆరుద్ర కూరుస్తున్నారు. నిర్మాత : శ్రీ జాన్, దర్శకుడు : జి. రామినీడు.

వీరు త్వరలోనే సెట్టుపైకి వెళ్లనున్నారు.

లలితా శివజ్యోతి 'రహస్యం'

లలితాశివజ్యోతివారు పూర్తిరంగులతో నిర్మిస్తున్న 'రహస్యం' చిత్రం షూటింగ్ జరుగుతుంది. ఈమధ్య వరుసగా 15 రోజులు షూటింగ్ జరిపారు. 'జాలజీక్ సర్కిట్స్'లో కూడా మూడురోజులు అవుట్‌డోర్‌షూటింగ్ జరిపారు.

ఈ చిత్రంలో ప్రధాన భూమికలు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, టి. సత్యనారాయణలు పోషిస్తున్నారు. ఇంకా యస్. వి. రంగారావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, కాంతారావు, సి. హెచ్. నారాయణరావు, రాజనాల, పద్మశ్రీ నాగయ్య, కృష్ణకుమారి, టి. పద్మిని, సూర్యకాంతం, గిరిజ మొదలగువారు నటిస్తున్నారు.

రచన : సదాశివబ్రహ్మం, సంగీతం : ఘంటసాల సమకూరుస్తున్నారు. నిర్మాత : అంకిరెడ్డి, దర్శకత్వం : వేదాంతం రాఘవయ్య.

'లక్ష్మీనారాయణ'

దేవి చిత్రాలయసంస్థవారి 'లక్ష్మీనారాయణ' చిత్రం రికార్డింగ్ యీమధ్య జరిగింది. ఈ రికార్డింగ్ జరిపిన పాటను, కొన్ని దృశ్యాలను త్వరలోనే చిత్రీకరిస్తారు.

ఈ చిత్రంలో కాంతారావు, రామకృష్ణ, కృష్ణకుమారి, రాజశ్రీ, అమర్‌నాథ్ మొదలగువారు నటిస్తున్నారు. ఈ చిత్రంలో యస్. వి. రంగారావు పోషించే పాత్రలో ఒక ప్రత్యేకత ఉన్నట్లు ఆ సంస్థ అధినేతలు తెలియజేస్తున్నారు.

శ్రీ మూపూరం అప్పారావు యీ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

విజయకుమార్, విజయశ్రీ, బాలచంద్ర అను నూతన నటీనటులను కూడా యీ చిత్రంలో పరిచయం చేస్తున్నారు.

హైదరాబాద్ మూవీస్ తాజా సాంఘిక చిత్రం

హైదరాబాద్ మూవీస్‌వారు తాజాగా సాంఘికచిత్రాన్ని తీయదలచారు. ఈ చిత్ర నిర్మాణానికి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ చిత్రంలో నాయికానాయకులుగా భారతి, జగ్గయ్యలు కనిపిస్తారు. మిగిలిన తారాగణం అంతా దాదాపు క్రొత్తవారే.

ఈ చిత్రానికి రచన ఆరుద్ర. దర్శకత్వం : సాంబశివరావు వహిస్తున్నారు. నిర్మాత : పి. గంగాధరరావు.

'సప రాత్రి' ఔట్‌డోర్ షూటింగ్

ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్సువారు సమర్పిస్తున్న విజయదామోదరేశ్వరివారి చిత్రం 'సప్తరాత్ర' మొదటి షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్‌లో జరిగింది. ఈనెల 10 వ తేదీనుండి 12 వ తేదీవరకు వెల్లూరుదగ్గర అవుట్‌డోరు షూటింగ్ చేశారు. ఈ అవుట్‌డోరు షూటింగ్‌లో అక్కినేని నాగేశ్వరరావు, సావిత్రి పాల్గొన్నారు.

ఈ చిత్రానికి సంగీతం : టి. చలపతిరావు, దర్శకుడు : టి. రామారావు.

దాదాపు ప్రముఖ తారాగణం యీచిత్రంలో (గెస్టులు)గా నటిస్తున్నారు.

'సతీ అరుంధతి'

వేణూపిక్చర్స్ అను నూతనసంస్థవారు 'సతీ అరుంధతి' అను పౌరాణిక చిత్రాన్ని నిర్మించేందుకు సర్వసన్నాహాలు చేస్తున్నారు.

ఈ చిత్రంలో కాంతారావు, గుమ్మడి, పద్మశ్రీ నాగయ్య, జమున, అంజలీదేవి మొదలగువారు నటిస్తారు.

శ్రీ పి. ఎస్. రావు యీ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు.

బాలలతో 'ఎర్రగులాబి'

రవిచంద్ర ఫిలిమ్స్ వారు 'ఎర్రగులాబి' చిత్రాన్ని పిల్లల మనస్తత్వాలపై హైదరాబాద్‌లో నిర్మిస్తున్నారు. మొదటి షెడ్యూలు షూటింగ్ పదిరోజు మూవీటోన్‌లో జరిగింది. ఈ షెడ్యూల్‌లో దాదాపు తారాగణం అంతా పాల్గొన్నారు.

ఈ చిత్రంలో యస్. వి. రంగారావు, గుమ్మడి, పద్మశ్రీ నాగయ్య, రాజబాబు, బి. వరలక్ష్మి, బేబి పద్మిని, బేబి విజయ మొదలగు వారున్నారు.

సంగీతం : యస్. రాజేశ్వరరావు, నిర్మాత : కె. వి. చౌదరి, దర్శకత్వం : అమంచర్ల శేషగిరిరావు.

ధర్మాజీ.

"లోగుట్టు పెరుమాళ్ల కెరుక"చిత్రంలో రాజశ్రీ

చిత్రాలలో తెనుగుకథల సరళి

మలుపులు తక్కువ మెలికలు ఎక్కువ!

సాంఘికచిత్రం అంటే వేష భాషలలో రకమైన అప్పీలును వాడుకుంటే మరో సందర్భంలో మరోరకమైన అప్పీలును వాడుకున్నారు. సాంకేతికంగా వస్తున్న అభివృద్ధి యావత్ భారతదేశంలోను సినిమాల మీద కూడా పడ్డది. తెనుగు సినిమాలు కూడా అందుకు తీసిపోలేదు. ఈ వ్యాసంలో అప్రస్తుతమే అయినా పౌరాణిక చిత్రాల విషయంలో మనకు మనమేపాటి అనిపించిన వీరాభిమన్యు, పాండవ వనవాసం పోయివేడాదే వచ్చాయి!

నేరమూ-సెక్సూ

చూస్తూ ఉంటే ప్రేక్షకులలో క్రైమ్, సెక్సు, యీ రెండిటి మీద అభిరుచి ఎక్కువ వెనట్లు కనపడుతున్నది. హిందీ చిత్రాలలో కొత్త ఫ్యాషన్‌లు, కొత్త బాణీ నృత్యాలు, కిర్రెక్కించే పాటలూ ఎక్కువగా ఉంటాయి.

నాయకీ నాయకులు పొత్తుకుపోయి కనబడతారు. తెనుగు చిత్రాలమీద వీటి ప్రభావం బాగా ఉంటున్నది. నైట్ క్లబ్‌లు, పాశ్చాత్య నృత్యాలు బికినులు దుస్తులు, వీటి మీద కేవలం నిర్మాతలకే మోజు ఉన్నదీ అనడానికి వీలు లేదు. వీటి మీద ప్రేక్షకులలోపెరుగుతున్న యిష్టమే వెండితెరమీద వీటిని ఎంచి ఎంచి ఏర్పరుచుకొని జనరంజకం చేయడం నిర్మాతలు తమ కర్తవ్యంగా భావిస్తున్నారు.

నిజ జీవితంలో లేని పంచదట, సమాజంలో సాధ్యంకాని 'షిఫ్రి' బడుగుదేశపు తలసరి ఆదాయం కలలో కూడా పూహించుకోలేనట్టి 'అజ్జరి' యివి సినిమా కథలలో చోటు చేసుకుంటున్నాయి. చిత్రం బ్రహ్మాండంగా డబ్బు చేసుకుంటుందా? లేదా? అనే ఆలోచించే నిర్మాతను, సాధ్యాసాధ్యం అడ్డం పెట్టుకుని, దర్శకుడు, కథకుడు మొదలైన వాళ్లు తాము తప్పించుకుంటూ ఉంటారు. కాని అదే కథకుడు దర్శకుడు తానే నిర్మాతై పోయిన పందర్భాలుచూడండి! కొట్టవచ్చినట్లు సెక్సు—క్రయిమూ, అందులోమరింతబాగా, మరింత స్పష్టంగా ఉంటాయి. కథలోపలాక పన్నివేశం వేళకు ఉత్కంఠపెంచుకుపోయే దృష్టిలో "టెక్నికల్ లైన్"లో తయారయ్యే "ప్రేడియన్ల్" కథలే కాని, సాంఘికంగా వచ్చే మంచి మార్పులు చెప్పదగ్గవాటిని చిత్రీకరించగల (ఇన్స్పిరేట్ చేయగల) కథలు ఎవరూ తీయడం లేదు. లేదా రాయించటంలేదుకాబోలు. మొత్తంమీద రావడం లేదు.

'హిట్' చిత్రాల రహస్యం

నాయకీ నాయకుల స్థానంలో దృశ్యాలలో "అప్పీల్" పెట్టి వివిధ కోణాలలో కొత్త బాణీ పాటలతో చిత్రీకరించి, వాటిని మరి కొన్నిసాధారణమన్నివేశాలతోజోడించి 'సిమెంట్' చేసేసి విడుదల చేస్తూన్నారు. "హిట్" అయిన చిత్రాల్లో వీటి 'పాలు' జాస్తి.

ప్రేక్షకులలో 'సెక్సు' మీద వేలం వెర్రి పుచ్చారం పెరిగిందని 'క్రయిమ్' థ్రిల్లర్ అను మార్కెట్ రాబట్టుదని, కళ్లు మిరుమిట్లుగొలిపే దృశ్యాలతో జనం బోల్తా కొడతారని నిర్మాతలు ఆలోచిస్తూ ఉన్నట్లు 'హీరో'అంటే 'కథలో'నాయకుడు ధరించే 'పాత్రధారి ముఖంతోనో దుస్తుల్లోనో మూర్తీభవించి ఉంటాడని సినిమావాళ్ళు అనుకుంటూన్నట్లు ప్రత్యక్ష సాక్ష్యాలుగా విడుదలవుతున్న సాంఘికాలు చెపుతున్నాయి. వీటి విజయానికి పోటోగ్రాఫర్‌లు మూలకారణం అంటే అతిశయోక్తి కాదు.

జగదేకవీరుడు జాబిల్లిదగ్గర అతిలోక అమ్మాయిల్ని పెళ్ళాడి ప్రేమిస్తూ సాంఘికంలో అయితే కథా నాయకుడు అంతమందిని పెళ్ళాడితే చిత్రానికి సెన్సారు ముద్ర పడుతుందేమో కనీసం ఇంతమందిని అలా అలా ఆడించి ప్రేమించి, చివరికి ఒక్కర్తిని పెళ్ళాడుతున్నాడు. హిందీ చిత్రాల్లో నాయకుడు మాత్రం స్త్రీ లలో ఎలాగో ఒకలా ఆడుకుంటూ తెలుగు తెరపై నుంచి మాయమవుతూన్నాడు.

మరి తెలుగు చిత్రాలలో నాయకుడు ఎలా ఆడుకుంటాడు? కొద్ది గొప్ప వాలకపుమనుషులు ఎలా ఆడుకుంటారో అలా ఆడుకుంటాడు. ఇదేమీ హిందీ చిత్రాలలో "వెన్ మూన్ మీట్స్", "ఏ అఫ్టెర్నూన్ లవ్ అఫేర్" మొదలైన పాటలో వాలకపుమనుషులు, తమ మధ్యవర్తిత్వం ప్రేమికులు గంగాధరి, ప్రముఖ పాత్ర పోషించిన స్త్రీలవద్ద. వారి మధ్య మధ్యవర్తులు క్రీడాభిమానులు "ఇద్దరు" చిత్రం అంతా కూడా వారి ప్రేమతత్వానికి చిహ్నాలు.

ఆలివేయూరి, పైలంతకూడా ప్రధాన భూమికగా పోషించిన "ఆఫ్టర్ మిడ్నైట్", "లైట్ ఆఫ్ ఎ సిటీ", జాయిముఖర్జీ, పాలాజీ గెస్కారిలు నటించిన "ఏ కలకుస్కాలా" లాంటి హిందీచిత్రాలు వాలకపుతో చిత్రకథలను తీర్చుతున్నారు.

ఇది ఇలా వుండగా బెంగాలీ నిర్మాతలదృష్టి కూడా వాలకపుమీద పడింది. పశ్చిమబెంగాల్ లోని "ఆర్థర్ పెంగాల్", "అర్థాలోచనలో" చిత్రాలు, ఇటీవలే తీసిన "రాజా రాణి మహారాణి", ఆలోచిస్తూ తీసిన "లంకా", "చంద్రనాథ్", "అలాల్" మొదలైన చిత్రాలు ఇప్పుడు నిర్మించబడినవే. అమిత్ మైత్రా కొత్తచిత్రం "నాటకీయత" పిక్చరింగా వాలకపుతోనే చిత్రీకరించబడింది.

వాలకపు ఫిలిమ్స్‌వారు చేస్తున్నప్పుడే దీనికంతటికీ కారణం. వాలకపుని భారత దేశంలో నాల్గవ చలనచిత్ర నిర్మాణకేంద్రంగా రూపొందించాలని వారి సంకల్పం. అదీకాకుండా ఇంతకంటే ఏంకావాలి ?

మద్రాసులో ఇటీవల జరిగిన కూచిపూడి నృత్యప్రదర్శనలో పాల్గొన్న ఎస్కిమో యువతి.

కాశ్మీరు నుంచి కాశీమీదకు మళ్లిన నిర్మాతల దృష్టి

శతాబ్దులు యాత్రార్థంగా వేలు ఆకర్షించి కొద్ది గొప్ప వాలకపుమనుషులు ప్రముఖ భారతీయులు వారణాసి నేడు ప్రస్తుతం మలయాళం (మలయాళీలు) అలరించేవారికి తప్పక పుణ్యక్షేత్రాలలో కనిపిస్తుంది.

గంగానదీతీరంలో పెంకోట్టున్న వారణాసి రోజు వివిధ మలయాళీ ప్రదేశాలు ప్రదేశం చదరం కొరకు గుర్తించి మలయాళీలు అనే ముంది మలయాళీ నిర్మాతలు అప్పుడప్పుడు. ఇంకా మలయాళీ చిత్రాలు అప్పుడు ప్రత్యేకించి కోరుకున్నారు. బోలాలలో నిర్మాతలు ఉత్తరప్రదేశ్ చలనచిత్రనిర్మాతలు అప్పుడు యాత్రార్థులమైన పారదర్శకులో (వారణాసి అంటుమై భృదూరాలంగోప్పుంది) ఒక స్టుడియాను నిర్మించాలని ఇటీవలే ఒక ప్రతిపాదన చేశారు. దీనితో వారణాసి ప్రముఖ చలనచిత్ర నిర్మాణ కేంద్రంగా రూపొందే అవకాశాలు కన్పిస్తున్నాయి.

అప్పుడప్పుడు వారణాసి ప్రాంతంలో సినిమా షూటింగ్ జరిగినప్పటికీ, అనేక ప్రముఖ తమిళనటులను ఇటీవలే నిర్మాతలు అంతగా పట్టించుకోలేదు. కాని ఇటీవలకాలంలో అది వారి దృష్టిపథంలో పడింది.

గత ఆరేడు సంవత్సరాలముందు కెమెరా యూనిట్టు తరచుగా వారణాసి చుట్టుపట్ల కన్పించడం ప్రారంభించాయి.

1960 లో "బరాత్", "గోదాన్" చిత్రాల నిర్మాణంతో వారణాసినగరం రెండు పార్శ్వ హిందీ వెండితెరలపైకి ఎక్కింది.

ఇటీవల హిందీ చిత్రాలలో "వెన్ మూన్ మీట్స్", "ఏ అఫ్టెర్నూన్ లవ్ అఫేర్" మొదలైన పాటలో వారణాసిలో, తమ మధ్యవర్తిత్వం ప్రేమికులు గంగాధరి, ప్రముఖ పాత్ర పోషించిన స్త్రీలవద్ద. వారి మధ్య మధ్యవర్తులు క్రీడాభిమానులు తీసిన "ఇద్దరు" చిత్రం అంతా కూడా వారి ప్రేమతత్వానికి చిహ్నం.

ఆలివేయూరి, పైలంతకూడా ప్రధాన భూమికగా పోషించిన "ఆఫ్టర్ మిడ్నైట్", పశ్చిమఘాట్, పాలాజీ గెస్కారిలు నటించిన "గ్రేట్ సిటీ", జాయిముఖర్జీ, పాలాజీ గెస్కారిలు నటించిన "ఏ కలకుస్కాలా" లాంటి హిందీచిత్రాలు వారణాసిలో చిత్రకథలను తీర్చుతున్నారు.

ఇది ఇలా వుండగా బెంగాలీ నిర్మాతలదృష్టి కూడా వారణాసిపైపడింది. పశ్చిమబెంగాల్ లోని "ఆర్థర్ పెంగాల్", "అర్థాలోచనలో" చిత్రాలు, ఇటీవలే తీసిన "రాజా రాణి మహారాణి", "అలాల్" మొదలైన చిత్రాలు ఇప్పుడు నిర్మించబడినవే. అమిత్ మైత్రా కొత్తచిత్రం "నాటకీయత" పిక్చరింగా వారణాసిలో చిత్రీకరించబడింది.

వారణాసి ఫిలిమ్స్‌వారు చేస్తున్నప్పుడే దీనికంతటికీ కారణం. వారణాసిని భారత దేశంలో నాల్గవ చలనచిత్ర నిర్మాణకేంద్రంగా రూపొందించాలని వారి సంకల్పం. అదీకాకుండా ఇంతకంటే ఏంకావాలి ?

"ఆఖరిబొమ్మలు"లో కాంతారావు - ఎల్ విజయలక్ష్మి

(గత కాలం తెరనాయి)

రసికత అంతా కథా నాయకుని పాలు. కష్టాలన్నీ కథానాయికవి.

పిచ్చి—పెళ్ళి

"ప్రేక్షకులను చూడటం మానేశారు మనండి" అంటున్నారు కొందరు నిర్మాతలు వారు తీయటం అప్పుడు మానేస్తారుట

కాని ప్రేక్షకులకు పవిత్ర బాలలేకంలో మరో విధంగా చూపబడ్డమైన పని లేదు కదా? సినిమాలు ఎలా మానేస్తారు.? పాటలు బాగున్నా చాలు. దుస్తులు బిగుతుగా ఉన్నా చాలు. నృత్యాలు బిగ్గుగా ఉంటే అదే పదివేలు అన్నట్టు ప్రతి సినిమాలోను "బాబ్బు" సీనులు కొనుమూడు వింగుమని ప్రేక్షకులు చూస్తారు. అలని అలనుగ నిర్మాత సదాశయం కాదా "బర్డీ— బిర్డీ" అంటే! మరి [illegible]?

పి కృష్ణానంద్.

'దో బదన్' అనే హిందీ చిత్రంలో ఆశాపారేఖ్, మనోజ్‌కుమార్

ఇస్....ఇప్పుడిప్పుడే ఈయన దగ్గు ఆగిపోయింది.... ఇపుడు హాయిగా నిద్రపోతున్నారు.

ఫార్ములా 44 దగ్గు నాశక మిక్చర్ శక్తివంతమైనది. తక్షణం పనిచేస్తుంది. దీని ప్రభావం గంటల తరబడి వుంటుంది. మీకు దగ్గు నుంచి విముక్తి కలుగుతుంది.

కేవలం ఒక గంట క్రితం, నేటి రాత్రి మళ్లీ దగ్గుతూ గడపాల్సి వుంటుందని, నిద్ర రాదని కలవరపడ్డారు. నేను శ్రీయుతకు విక్స్ ఫార్ములా 44 కఫ్ మిక్చర్ ఇచ్చాను. శ్రీయుత దగ్గు తక్షణం ఆగిపోయింది. ఇపుడు హాయిగా నిద్ర పోతున్నారు.

ఫార్ములా 44 శక్తివంతమైనది, దగ్గును శీఘ్రంగా అదుపుచేస్తుంది. మీరు హాయిగా నిద్రపోతారు.

ఫార్ములా 44 ప్రభావకారి, దగ్గు నిర్మూలన ప్రారంభమవుతుంటే అక్కడనే-దగ్గు నియంత్రణ కేంద్రంలో-ఇది పనిచేస్తుంది.

ఫార్ములా 44 పూర్తి విశ్రాంతినిస్తుంది. దీనిమూలంగా గొంతు పుండు నయం అవుతుంది, శ్వాస నాళాలు శుభ్రపడతాయి. ఛాతీలో అమరిపోయిన కఫం సులభమవుతుంది, మీకు దగ్గునుంచి పూర్తి విశ్రాంతి కలుగుతుంది.

ఇండియాలంగానే, పాలాపుంది దగ్గు నుంచి శీఘ్రంగా విశ్రాంతి పొందేటందుకు ఫార్ములా 44 ఉపయోగిస్తున్నారు. మీరు కూడా ఉపయోగించి చూడండి. దీని మొదట కొంచెం తీసుకోడంతోనే మీకు, విక్స్‌ఫార్ములా 44 శక్తివంతమైనదని, అది వెంటనే పని చేస్తుందనీ మీకు తెలుస్తుంది.

శీఘ్ర, నిశ్చయ నివారణకు సరైన మోతాదులో దీనిని సేవించండి		
వయస్సు.	మోతాదు.	
పెద్దవాళ్లకి 15 సంవత్సరాలు దాటితే వారికి	1-2 టీస్పూన్లు	అవసరాన్ని అనుసరించి ప్రతి 3 గంటల తరువాత.
పిల్లలకు 6 నుంచి 14 సంవత్సరాలు	½-1 టీస్పూన్	అవసరాన్ని అనుసరించి ప్రతి 3 గంటలతరువాత
పిల్లలకు 6 సంవత్సరాల క్రింద	డాక్టరు సలహా ప్రకారం.	

విక్స్ ఫార్ములా 44

శక్తివంతమైన కఫ్ మిక్చర్

NAS b39

సికాసియోలం

హో మాంతి కైలాసం లెయిగుమ్మా
పొట్టలు కిట్టిగాలు కోట్లు, నిలుపులు
శ్రీ నాలుగు జాడీ లేదా పొట్టలు
ఉత్పత్తిదారు : గుంటూరు పట్టణం. ఎ. పి.

షాకింగ్ ! షాకింగ్ !!
షాకింగ్ !!!
జేమ్స్, బైనా మొదలు యూరప్ దేశాలలో ప్రత్యేకం కల్పించి మరికొన్నిచోట్ల అంతర్జాతీయ గూఢచారి
ఓ యస్ యస్. 117
విజయవాడ - సమరంగ్‌లో
నేడే
మధ్యాహ్నం 3-00; సా 6-15; రా. 9-30 — ఆదివారం మ. 9-30
A JEAN SACHA FILM
O.S.S. 117
is not dead
A PERVITO PRESENTATION
ఓ.యస్.యస్. 117
ఈజ్ నాట్ డెడ్
(సినిమా స్కోప్. కలర్)
ప్రీమియర్ ఫిల్మ్ ఎక్స్ఛేంజి
మద్రాసు—2 వారి మీరుల.
Suvarna

నేడే చూడండి!
విజయవాడ - శ్రీ మారుతీ
పైడాగ్ - పూర్ణా
గుంటూరు - నాజ్ లిటిల్ బిగ్ (AC
నెల్లూరు - వినాయక

త్వరలో
కిరీటం
ఈస్ట్ మన్ కలర్
రాజేంద్రకుమార్ సావిత్రి శివాజీ గణేశన్
మ్యూజిక్ శంకర్ జయకిషన్

రోజు రోజుకు
ఎక్కువగా సోడా వాటర్
ఫ్యాక్టరీలు
వాడుతున్నవి...
AJIT
అజిత్ సోడా బుడ్లు
గట్టిగాజుతో ప్రత్యేకంగా
తయారుచేయబడినవి
అజిత్ గ్లాస్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-60

కిక్కిరిసిన ప్రేక్షకులతో నడచుచున్న
ది గ్రేట్ ఓరియంటల్ సర్కస్
గుంటూరు
ప్రతి శని, ఆదివారములు మరియు రిపబ్లిక్ పండుగకు గాను స్పెషల్ ప్రోగ్రాం
మధ్యాహ్నము 3 గంటలకు మ్యాటీ



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada-3. Editor : S. Sambhu Prasad, Phone : Vijayawada 2667, 2660

విదేశీ ఇంజనీర్లు ఆంధ్రపర్యటన

నేడే విజయవాడ రాక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19 : న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ ఇంజినీరింగ్ సమావేశానికి హాజరయిన అనేక దేశాలకు చెందిన ప్రముఖ ఇంజినీర్లు బుధవారం 21 వ తేదీ రాత్రి చేరుకొని, భువనేశ్వరం, అనంతపురం, నీరాజి కె ల్లా ప్రాంతాన్ని సందర్శిస్తారు. ఆ సాయంకాలం విజయవాడకు వచ్చి కృష్ణా జిల్లా, కృష్ణా రెండు ప్రాంతములను సందర్శించి, 22వ తేదీ హైదరాబాద్ చేరుకుంటారు. ఆ సాయంకాలం ఆంధ్రప్రదేశ్ ఇంజినీర్ల సంఘం సభ్యులకు ఆతిథ్యం ఇస్తుంది. ప్రత్యేక రైలు 23 వ తేదీ రాత్రికి బంగాలు చేరుకుంటుంది. సి. డబ్ల్యు. డి. అదనపు కార్యదర్శి, శ్రీ జి. ఎ. జగన్నాథరావు ఇంజినీరింగ్ సంఘం సాంకేతిక పరిశీలన పర్యటనలో, వారి వెంట వస్తారు.

సవరించబడిన ప్రకటన

హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జూడికేచర్‌లో

(ఒరిజినల్ జ్యూరిస్డిక్షన్)

1956 వ సంవత్సర కంపెనీ చట్టము వ్యవహారములో

మరియు

విజయవాడ శ్రీ త్రివుర సుందరి కాటన్ ప్రెస్ కంపెనీ లిమిటెడ్ వ్యవహారములో 1965 వ సంవత్సర కంపెనీ అర్జీ నెం. 6 విజయవాడలో ప్రధాన కార్యాలయంగల శ్రీ త్రివుర సుందరి కాటన్ ప్రెస్ కంపెనీ లిమిటెడ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. ఎల్. నరసింహారావు...అర్జీదారు.

ఇందుమూలముగా ప్రకటించున దేమనగా, పై పేరుగల కంపెనీవారు తమ మూలధనిని ఒక్కొక్కటీ రూ. 250 వంతున విభజించి, 301 షేర్లలో మొత్తం — రూ. 75,250 లు పున్నదానిని షేరు ఒక్కంటికి రూ. 100 లు వంతున 301 షేర్లుగా విభజించి మూలధనాన్ని రూ. 30,100 లకు తగ్గించుకొనదాన్ని త్రుటిక దిన్నూ, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు 1965 నవంబర్ 19 తేదీన ఉత్తర్వు చేశారు. పై కంపెనీయొక్క మూలధనం మొత్తాన్ని తగ్గించేందుకు కోర్టువారు అనుమతించిన "మినిట్"ను చూపుతూ, పై చట్టంక్రింద అవసరమైన వివిధ వివరాలు కంపెనీ రిజిస్ట్రార్ వారిచే 6—1—1966 వ తేదీన నమోదు చేయబడినవి.

మూలధనం తగ్గించడానికిగల కారణాలు ఈ దిగువ పేర్కొనబడినవి : కంపెనీ వారికి ఋణదాతలు లేదా డిక్రీ హోల్డర్లు లేదా డిబెంచర్ హోల్డర్లుగాని లేరు. ప్రత్తి వగైరా సరఫరా లేనందున కంపెనీవారు కాటన్ ప్రెస్సింగ్ వ్యాపారం సాగించజాల లేకపోయినారు. కావున అసోసియేషన్ మెమొరాండంలోని 5 వ క్లాజుద్వారా యివ్వబడిన అధికారాల ననుసరించి, యంత్రాలు త్రుప్పుపట్టి పెడిపోతున్నందున కంపెనీవారు వాటిని విక్రయించడం తప్ప గత్యంతరం లేదు. వాటాదారుల అసాధారణ సర్వసభ్య సమావేశంలో యంత్రాలను రూ. 22,000—లకు విక్రయించడానికి వాటాదారులు అనుమతించారు. అదాయంపన్ను వగైరా చెల్లించిన తర్వాత పైన చెప్పిన మొత్తము అప్పుడే ఆంధ్రా బ్యాంకులో డిపాజిట్ చేయబడినది. మిగిలిన మొత్తం పైన చెప్పిన బ్యాంకులో వున్నది. ఎవరికీ బకాయిలు చెల్లించవలసిన అక్కరలేదు. 1956 నుంచి ఏప్రిల్ కన్నుడు నష్టపోతున్నందున, ఒక్కొక్క వాటా విలువను రూ. 250— నుంచి రూ. 100— తగ్గించడంద్వారా నష్టం మాఫీచేయవలసిందని, పెరిగిన నష్టానికి ఒక్కొక్క వాటా నుంచి రూ. 110 లవంతున మాఫీ చేయవలసిందని, వాటా ఒక్కంటికి రూ. 40 లు వాడకు చేయవలసిందని కంపెనీకి సలహా ఇవ్వబడినది. ఋణదాతలు లేదా డిబెంచర్ హోల్డర్లు లేనందున వారి హక్కులు దెబ్బతింటాయనే ప్రశ్న ఉత్పన్నంకాదు. పైగా ఈ పద్ధతివల్ల, భవిష్యత్తులో వాటాదారులకు కంపెనీవారు డివిడెండ్లు చెల్లించడానికి వీలుగా, వాటాల విలువ కంపెనీ ఆస్తుల విలువకు సమానంగా తీసుకొనబడుతాయి.

1966 జనవరి 19 వ తేదీ.

(సం) సి. నరసింహాచార్యులు,
కంపెనీ తరపు న్యాయవాది.



శ్రీ కామరాజుతో శ్రీ సంజీవరెడ్డి, శ్రీ అతుల్య ఘోష్.

రొడీషియా వైఖరిలో త్వరలో మార్పు

విల్సన్ విశ్వాసం

లండన్, జనవరి 20 : రొడీషియాపై బ్రిటిష్ ప్రభుత్వం విధించిన ఆర్థికసంబంధమైన ఆంక్షలవల్ల, స్వాతంత్ర్య పంక్షోభాన్ని త్వరలోనే నివారించుకోవాలన్న అభిప్రాయం పైపు రొడీషియా మొగ్గుచూపగలదని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ విశ్వసిస్తున్నట్లు ఉన్నతస్థాయిలో అధికారవర్గాలవారు గతరాత్రి తెలిపారు.

అయితే రొడీషియా ప్రధాని శ్రీ ఇయాన్ స్మిత్ పాత షరతులమీదనన్న ఇతరత్ర సంభాషించడానికి ఇప్పుడు సిద్ధంగాలేరని కూడ శ్రీ విల్సన్ అనుకొంటున్నారు.

వియత్నాంలో గెరిల్లాల యుద్ధవిరమణ

ఉగాది సందర్భంగా నాలుగు రోజులపాటు అమలు

సైగాన్, జనవరి 20 : వియత్నాం ఉగాది సందర్భంగా వీట్‌కాంగ్ దళాలు గత అర్ధరాత్రి వేళ యుద్ధవిరమణను ప్రకటించాయి. వియత్నాం ఉగాది గత అర్ధరాత్రినుంచే ప్రారంభమైనది. ఇందుకు సూచనగా దక్షిణ వియత్నాం రాజధానినగరంలో బాణసంచాను కాల్చారు.

ప్రభుత్వ దళాలు, విదేశీ సేనలు నేటి మధ్యాహ్నం (గురువారం) యుద్ధవిరమణను ప్రకటించవలసివుంది.

ఇదిలా వుండగా యుద్ధవిరమణను ప్రకటించడానికి ముందు వీట్‌కాంగ్ దళాలు టామ్‌కీనమీపంలోని కాండీకీకుల శిబిరంపై దాడిచేసి 33 మందిని హతమార్చాయిని వియత్నాం సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

తైపేలో ఘోరమైన అగ్నిప్రమాదం

27 మంది దుర్మరణం

తైపే, జనవరి 20 : తైపేనగరం మధ్య భాగంలో నిన్న అగ్నిప్రమాదం సంభవించడంతో 27 మంది మరణించారు. మరి పెక్కుమంది గాయపడ్డారు. ఆరంతస్థుల భవనం, ఒక థియేటర్‌లాగా దెబ్బతిన్నాయి.

మరణించినవారిలో 23 మంది అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో బాల్ రూమ్‌లో వున్నారని తెలిసింది.

"కాశ్మీర్ వివాద పరిష్కరణకు ప్రశస్తమైన నాంది"

తాష్కెంట్ ప్రకటనగూర్చి విల్సన్‌కు అయూబ్ వివరణ : శాస్త్రి మృతికి సంతాపం

కరాచీ, జనవరి 19 :

తాష్కెంట్ ఒప్పందం, జమ్ము, కాశ్మీర్ వివాదాన్ని న్యాయబద్ధంగా పరిష్కరించుకునేందుకు ప్రశస్తమైన నాందిని సమకూర్చిందని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌కు నేడు పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

బ్రిటిష్ హైకమిషన్‌ద్వారా శ్రీ విల్సన్ ఇంతకుముందు అడుగుతూ అడిగిన లేఖకు ప్రత్యుత్తరంగా శ్రీ అయూబ్ ఖాన్ ఈ సందేశం పంపారు. శ్రీ విల్సన్ తమలేఖలో తాష్కెంట్ ఒప్పందం కుదుర్చుకున్నందుకు శ్రీ అయూబ్ ఖాన్‌ను అభినందించారు.

అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ తమ ప్రత్యుత్తరంలో ఇంకా ఇలా అన్నారు : శ్రీ శాస్త్రి ఆకస్మిక మరణం నాకు దిగ్భ్రాంతి కలిగించింది. అంతకు కొన్ని గంటలకు పూర్వం నాటి సాయంకాలం నేను, అయనకలసి సుకుని మాట్లాడుకున్నాం. నేను అయనతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రశస్తమైన నాందిని సమకూర్చుతుందని. జమ్ము—కాశ్మీర్ వివాదాన్ని న్యాయబద్ధంగా పరిష్కరించుకునేందుకు భవిష్యత్తు దారితీయాలి.

లాహోర్‌కు అయూబ్ ప్రయాణం

పశ్చిమ పాకిస్తాన్ రాజధాని లాహోర్‌కు శ్రీ అయూబ్‌ఖాన్ నేడు విమానంలో బయలుదేరి వెళ్ళారు. తాష్కెంట్ ప్రకటనను పశ్చిమ పాకిస్తాన్ రాజధాని లాహోర్‌లో శాస్త్రి మృతికి సంతాపం

శాస్త్రి కుటుంబీకులు, పత్రికల డోహార్లు

న్యూఢిల్లీ, జనవరి 19 : శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తూర్పు పాకిస్తాన్ నాయకులు, పత్రికలు దూషణలకు గురిచేస్తూ, తాష్కెంట్‌లో ఆయన మరణాన్ని "శాంతికోసం బలిగాని బలిదానం"గా పేర్కొనడం జరిగింది. భారతీయులను తమ యోధిస్తున్న ఆరోపణలు పాకిస్తాన్ లుప్తమంటు న్నారని పాకిస్తాన్ అబ్జర్వర్ తెలిపింది.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మృతిపట్ల తూర్పు పాకిస్తాన్ నాయకులు, పత్రికలు దూషణలకు పాల్పడుతూ, తాష్కెంట్‌లో ఆయన మరణాన్ని "శాంతికోసం బలిగాని బలిదానం"గా పేర్కొనడం జరిగింది. భారతీయులను తమ యోధిస్తున్న ఆరోపణలు పాకిస్తాన్ లుప్తమంటు న్నారని పాకిస్తాన్ అబ్జర్వర్ తెలిపింది.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మృతిపట్ల తూర్పు పాకిస్తాన్ నాయకులు, పత్రికలు దూషణలకు పాల్పడుతూ, తాష్కెంట్‌లో ఆయన మరణాన్ని "శాంతికోసం బలిగాని బలిదానం"గా పేర్కొనడం జరిగింది. భారతీయులను తమ యోధిస్తున్న ఆరోపణలు పాకిస్తాన్ లుప్తమంటు న్నారని పాకిస్తాన్ అబ్జర్వర్ తెలిపింది.

సమితిద్వారా భారతదేశానికి ఆహారపదార్థాలసప్లయి

అమెరికా, కెనడా వ్యవసాయ మంత్రుల చర్చ: ఇతరదేశాలను ఒప్పించే యత్నం

ఐక్యరాజ్యసమితి, జనవరి 19.

భారత దేశానికి సమితిద్వారా ఇతోధికంగా ఆహార పదార్థాలు సంపాదించుకు గల అవకాశాలనుగూర్చి ప్రస్తుతం జరుగుతున్న పరిశీలన సందర్భంగా అమెరికా వ్యవసాయ మంత్రి శ్రీ ఆర్ విలీ ఫ్రీమన్, కెనడా వ్యవసాయమంత్రి శ్రీ జోగ్రీన్ నేడు ఇక్కడి దర్శలు జరిపారు.

ఆహారం విషయంలో ప్రస్తుతం తనకు ఏర్పడిన అత్యవసర పరిస్థితిని ఎదుర్కొని గట్టెక్కేందుకు తోడ్పడవలసిందిగా భారతదేశం ఏ ఏ దేశాలను అర్థించిందో, ఆ దేశాలకు నచ్చచెప్పి, సమితి తాలూకు ప్రపంచ ఆహార కార్యక్రమంద్వారా ఆ సహాయాన్ని అందజేయటమే ప్రస్తుత సమాలోచనల తాత్పర్యంగా కనిపిస్తున్నదని అభిజ్ఞవర్గాలవారు తెల్పారు. (ప్రపంచ ఆహార కార్యక్రమం భారత దేశానికి ఇటీవల 7300 టన్నుల పాలపిండి, 54 వేల టన్నుల గోధుమలు కేటాయించింది. ఈ కార్యక్రమంక్రింద జరిగే కేటాయింపులు ఉచితంగానే జరుగుతాయి.)

భారతదేశానికి సహాయంచేసే దేశాలు తమ సహాయాన్ని ప్రపంచ ఆహార కార్యక్రమం ద్వారా అందజేసినట్లయితే, అమెరికా ప్రభుత్వం, కాంగ్రెసును ఒప్పించి, మరో అంత సహాయాన్ని ప్రపంచ ఆహార కార్యక్రమం ద్వారా లభింపజేసే అవకాశం ఉంటుంది.

ప్రపంచ ఆహార కార్యక్రమం తాలూకు వాగ్దానాలసభకు అధ్యక్షుడుగా శ్రీ గ్రీన్ నేడు ఎన్నికయ్యారు. శ్రీ ఫ్రీమన్‌కు ఆయన ఆహ్వానం పలికి ఇచ్చారు.

భారతదేశానికి కెనడా వాగ్దానం చేసిన 1కోటి రూపాయల సహాయాన్ని ప్రపంచ ఆహార కార్యక్రమంద్వారా అందజేయాలనీ, సహాయంకోసం భారత్ అర్థించిన మిగతా దేశాలను కూడా ఈ పద్ధతి అనుసరించవలసిందిగా కోరాలనీ శ్రీ ఫ్రీమన్, శ్రీ గ్రీన్‌కు సూచించినట్లు తెలిసింది.

భారత ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గత నెలలో వాషింగ్టన్ వచ్చినప్పుడు, ఇతర దేశాల సహాయాన్ని అర్థించేందుకు, పిలిచితే సమితిని ఇందునిమిత్తం వినియోగించుకునేందుకు గల అవకాశాలను భారత దేశం పరిశీలించాలని అధ్యక్షుడు శ్రీ జాన్సన్, వ్యవసాయమంత్రి శ్రీ ఫ్రీమన్ ఆయనకు సూచించారు.

వాషింగ్టన్‌నుంచి న్యూఢిల్లీకి తిరిగి వెడుతూ, ఇక్కడకు వచ్చినప్పుడు శ్రీ సుబ్రహ్మణ్యం ఈ విషయమై ఈ ఉద్దేశంతో చర్చించారనీ, సమితి యంత్రాంగాన్ని రంగంలోకిదింపేందుకు అప్పటినుంచి భారతదేశం సుముఖత్వం వెల్లడిస్తోందనీ కూడా తెలియవచ్చింది.

తైపేలో విద్యార్థుల ఆందోళన

తైపే, జనవరి 20 : తైపేనగరం మధ్యభాగంలో నిన్న విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఆందోళనకారులు ఆందోళన చేపట్టారు. ఆందోళనకారులు ఆందోళన చేపట్టారు. ఆందోళనకార